




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 23-10-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 36 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## మేం ఆధారాలు ఇస్తాం.. పోలీసులు యూనిఫాం తీసేయండి

### 36 గంటల దీక్ష ముగింపు చేసిన చంద్రబాబు




మంగళగిరి: గంజాయిపై మాట్లాడితే పోలీసులు ఆధారాలు అడుగుతున్నారు. మేం ఆధారాలు ఇస్తాం.. పోలీసులు యూనిఫాం తీసేయాలని తెదేపా అధినేత చంద్రబాబు నాయడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా కార్యాలయాలపై వైకాపా దాడులను నిరసిస్తూ 'ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం' పేరుతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు 36 గంటల దీక్ష చేశారు. దీక్ష ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా తీరుపై మండిపడ్డారు. మాది ధర్మపోరాటం.. ముమ్మాటికీ విజయం తమదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉగ్రవాదంపై పోరుకు కదిలి వచ్చిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

**ఉన్మాదంతో రాష్ట్రాన్ని నాశనం చేయాలనుకుంటున్నారు**

"ప్రజా దేవాలయమైన ఎన్టీఆర్ భవన్‌పై దాడి చేశారు. ఎన్టీఆర్ భవన్‌లో 70లక్షల కార్యకర్తల మనోభావాలు ఉన్నాయి. పోలీసు బెటాలియన్ దగ్గరలోనే దాడి జరిగింది. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన డ్రగ్స్ ఉన్నట్టు పత్రికల్లో కథనాలు వచ్చాయి. విదేశాల నుంచి డ్రగ్స్ వస్తున్నాయని

తరువాయి 2లో..



# బాబు స్వార్ధపరుడు... లోకేష్ వ్యసనపరుడు

- చంద్రబాబును ఢిల్లీలో ఏ ఒక్క రాజకీయ పార్టీ నమ్మే ప్రసక్తేలేదు
- అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకుకే దిగజారుడు రాజకీయం చేస్తున్న తెదేపా
- చంద్రబాబు పార్టీ సహజ మరణం పొందుతుంది
- జనాగ్రహ దీక్షలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి

***రాష్ట్రంలో ప్రస్తుతం ధర్మానికి.. అధర్మానికి, నీతికి.. అవినీతికి, మంచికి.. చెడుకి మధ్య సంగ్రామం జరుగుతోంది. సీఎం జగన్ ధర్మం, న్యాయం, శాంతి, మంచి కోసం పాటుపడుతుంటే.. చంద్రబాబు అధర్మం, అవినీతి, మోసం, దగా వంటివి ఆచరిస్తున్నాడు.***

విశాఖపట్నం : ప్రపంచంలోనే అత్యంత స్వార్ధపరుడైన వ్యక్తి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడని, తన స్వార్ధం, స్వలాభం, కుటుంబం కోసం ఎంతటి నీచానికైనా దిగజారుతాడని, ప్రస్థతం రాష్ట్రంలో నెలకొన్న అశాంతి పరిస్థితులకు అతనే కారణమని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో పలు ప్రాంతాల్లో వైకాపా శ్రేణులు గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న జనాగ్రహ దీక్షా శిభిరాలను సందర్శించి కార్యకర్తలు నాయకులలో ఉత్సాహాన్ని నింపారు. ముఖ్యమంత్రి కొనసాగిస్తున్న ప్రజారంజక పాలనను చూసి ఓర్వలేక ఇలానే కొనసాగితే 2024లో జరిగే ఎన్నికలలో కూడా తామ అధికారంలోకి రాలేమన్న భయంతో

తరువాయి 8లో..

## స్వార్థ రాజకీయాలకు మరోపేరే చంద్రబాబు



గురుద్వార్ : ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారిపై టీడీపీ నాయుకుల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు విశాఖ గురుద్వార జంక్షన్ లో చేస్తున్న 48గంటల "జనాగ్రహ దీక్ష" శుక్రవారం రెండో రోజు

తరువాయి 8లో..

## లోక కల్యాణం కోసం మహా స్వామి వారు చేస్తున్న కృషి అభినందనీయం

*- తెలంగాణ గవర్నరుకు పీఠాధిపతుల ఆశీస్సులు*



హైదరాబాద్ : తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వాములను కలిశారు. చందా నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయ రజతోత్సవములకు హాజరై స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. తెలంగాణ గవర్నరుకు స్వరూపానందేంద్ర స్వామి జగద్గురు ఆదిశంకరాచార్య ప్రతిమను బహూకరించారు. గవర్నరు నుదుట తిలకం దిద్ది రాజశ్యామల అమ్మవారి రక్షారేఖను కట్టారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక మార్గంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు చేపడుతున్న కృషి అభినందనీయమని చెప్పారు. కరోనా విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలంతా బయటపడాలని స్వామీజీని కోరుకున్నట్లు తెలిపారు. చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు శోభాయమానంగా ఉన్నాయని అన్నారు

## పరిశుభ్రతకు పెద్దపీట వేయాలి

### క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వాతావరణానికి, ప్రజలకు హానికరమైన వ్యర్థాల తొలగింపులో అత్యుత్తమ విధానాలు పాటించాలని అధికారులకు సూచించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. క్లాప్ కార్యక్రమం కింద ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొత్తగా వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రేడ్- 2,3, నగర పంచాయతీలకు క్లాప్ కింద నిర్దేశించిన వాహనాలన్నింటినీ కూడా ఆయా నగరాలకు, పట్టణాలకు, నగర పంచాయతీలకు, పంచాయతీలకు చేరవేయాలన్నారు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌ను వీలైనంత తర్వగా తెప్పించుకోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత కంపెనీలతో మాట్లాడుకుని ఆయా వాహనాలను సత్వరమే తెప్పించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

నగరాలు, పట్టణాల్లో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల నుంచి సమీప ఇళ్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా

తరువాయి 2లో..

## ముఖ్యమంత్రి రాకతో పటిష్ట భద్రత...



విశాఖపట్నం : నేడు ముఖ్యమంత్రి వైయస్ .జగన్ విశాఖకు రానున్న నేపథ్యంలో శుక్రవారం విశాఖ సిటీ డి.సి.పి గౌతమీ సాలి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే ముఖ్యమంత్రి ఎన్ఏడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి రేపు ప్రారంభోత్సవం సందర్భంగా మాక్ డ్రిల్ నిర్వహించారు .






# నేడు విశాఖ పర్యటనకు సీఎం జగన్

### పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించనున్న సీఎం



విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం నగరానికి రానున్నారు. జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ పూర్తి చేసిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కుమార్తె వివాహానికి హాజరుకానున్నారు. సాయంత్రం 4 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 4.45 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 4.55 నుంచి 5.15 గంటల వరకు ఎయిర్‌పోర్టు గేట్-1లో ప్రజాప్రతినిధులు, నాయకులతో ఇంటరాక్షన్ ఉంటుంది.

అనంతరం 5.20-5.35 గంటలకు ఎన్ఏడీ జంక్షన్‌లో ఫ్లైఓవర్‌తో పాటు వీఎంఆర్‌డీఏ పూర్తి చేసిన 6 ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి బయలుదేరి 5.55 గంటలకు వుడాపార్క్‌కు చేరుకుంటారు.

అక్కడ వుడాపార్క్‌తో పాటు జీవీఎంసీ పూర్తి చేసిన 4 స్మార్ట్ ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. తరువాత ఎంజీఎం పార్కులో జరగనున్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కుమార్తె వివాహానికి హాజరై వధూవరుల్ని ఆశీర్వదించనున్నారు. రాత్రి 6.35 గంటలకు ఎంజీఎం పార్కు నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు.

7.10 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరుతారు.

# ఆర్గానిక్ ఫార్మింగ్ పై గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అవగాహన




సాగర్‌నగర్ : క్రిమి సంహారకాలు, రసాయనిక ఎరువులు వినియోగించకుండా వ్యవసాయం చేసే పద్ధతులపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ విద్యార్థులకు జాతీయ సేవా పథకంలో (ఎన్.ఎస్.ఎస్) భాగంగా శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆనందపురం మండలంలోని వ్యవసాయదారులతో ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లు ఆర్గానిక్ ఫార్మింగ్ ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షంషుద్దీన్ షేక్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత పెరుగుతోందని, ఆరోగ్యకరమైన పంటల దిగుబడికి రైతులు ఈ వ్యవసాయంపై దృష్టిపెట్టడం మంచి పరిణామమన్నారు. యువత వ్యవసాయ రంగంపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లకు వాటర్ షెడ్ మేనేజ్మెంట్, అగ్రికల్చరల్ మార్కెటింగ్ వంటి అంశాలపై అవగాహన కలిగించారు. విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను ఇతర ప్రాంతాల రైతులకు తెలియజేసి ఎక్కువమంది సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించేలా చూడాలని ఇనిస్టిట్యూట్ డైరక్టర్ ప్రొఫెసర్ బైరారెడ్డి పిలుపునిచ్చారు.

# వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం అందజేత



గాజువాక : జీవీఎంసీ 74 వ వార్డు అంబేద్కర్ కొలని లో నివాసంటున్న గళ్ళా దేముడు అనారోగ్యం తో గురువారం సాయిత్రం చనిపోయారు. నామిని అయిన తన భార్య గళ్లా లక్ష్మీ కి వైయస్ అర్ భీమా తక్షణ సహాయం కింద 10,000 రూపాయలు 74వ వార్డు కార్పొటర్ ,జి వి యం సి స్టాండింగ్ కమిటీ మెంబరు తిప్పల వంశీ రెడ్డి చేతులు మీదగా అందజేశారు. మిగిలిన వై యస్ ఆర్ భీమా మొత్తం నేరు గా నామిని ఖాతాలో ప్రభుత్వం జమచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యు సి డి ఎ డి యం సి. ఒ సూర్యనారాయణ, వార్డు సచివాలయం అడ్మిన్ అనూష ,వార్డు వెల్ఫేర్ సెక్రటరీ సొండి రమేష్ స్థానిక నాయుకులు పాల్గొన్నారు.

# పోలీస్ వెల్ఫేర్ డే లో రేంజ్ డిఐజి కి 11 వినతులు

*- సమస్యల పరిష్కారానికి కృషి : డిఐజి ఎల్.కె.వి.రంగారావు*



విశాఖపట్నం : రేంజ్ పోలీసు కార్యాలయంలో పోలీసు సంక్షేమ దివస్ ( పోలీస్ వెల్ఫేర్ డే ) మూడు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యలను సమగ్రంగా విని పరిష్కారం చూపిన విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎల్.కె.వి.రంగారావు ఐపీఎస్., పోలీసు అధికారులు నుండి 11 వినతుల స్వీకరణ... పరిష్కారం చూపాలని సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. రేంజ్ పోలీసు కార్యాలయంలో ఈరోజు పోలీసు సంక్షేమ దివస్ (పోలీస్ వెల్ఫేర్ డే) కార్యక్రమాన్ని డిఐజి నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లో పనిచేస్తున్న సివిల్ , ఏ.ఆర్., మినిస్టీరియల్ విభాగాల అధికారులు, సిబ్బంది నుండి వచ్చిన ప్రతీ సమస్యను రేంజ్ డీఐజీ సమగ్రంగా విని పరిష్కారం చూపారు. నేరుగా ఇద్దరు ఇన్స్పెక్టర్లు ఎర్రన్నాయుడు, శేషు, మెరైన్ ఎస్సై తిరుపతి రావు స్వయంగా వచ్చి డీఐజీ కి తమ సమస్యలు తెలియజేశారు. మిగిలిన వారు ఫోన్ ద్వారా వారి యొక్క వినతులు తెలిపారు. సిబ్బంది నుండీ మొత్తం 11 వినతులు స్వీకరించారు. వెంటనే పరిష్కారం చూపాలని డిఐజి గారు ఆ విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా బదిలీల గురించి, గ్రేడ్ ఇంక్రిమెంట్ , హోంగార్డు ఉద్యోగం గురించి, సీనియార్టీలో తేడా గురించి తదితర సమస్యలపై వినతులు తెలిపారు.

# మా సహనాన్ని పక్కన బెట్టి వస్తే మీరు తట్టుకోగలరా?

*- వైకాపా నేతలకు ఎంపీ రామ్మోహన్ నాయుడు సవాల్*



మంగళగిరి: దాడులను చిరునవ్వుతో స్వీకరిద్దామని శ్రీకాకుళం తెదేపా ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. రాబోయే కాలంలో అందరికీ బుద్ధిచెబుతామని హెచ్చరించారు. యువత ఏకపక్షంగా తెదేపాకు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు చేపట్టిన దీక్షలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. "దొంగచాటుగా వచ్చి ఎవరూ లేనప్పుడు దాడిచేశారు. పోలీసుల ఖాకీ డ్రెస్ అడ్డంపెట్టుకొని దాడి చేశారు. అదే ధైర్యం ఉంటే ఇప్పుడు రండి. మీరు ఎవరు వస్తారో? ఎంతమంది వస్తారో రండి.. మా కార్యకర్తలకు కర్ర ఇస్తే జెండా కట్టి ఎగరేయడం ఏవిధంగా తెలుసో.. అదే కర్రతో గూండాల భరతంపట్టడమూ తెలుసనేది మేం నిరూపిస్తాం. మా సహనాన్ని పక్కనబెట్టి ఒక్కసారి ముందుకెళ్తే తట్టుకొనే శక్తిమీకు ఉందా అని వైకాపా నేతల్ని అడుగుతున్నా. రాష్ట్రంలో, తన ఇంటిపక్కన దాడి జరిగితే ముఖ్యమంత్రి దాన్ని ఎలా సమర్థించుకుంటారో విజ్ఞులైన ప్రజలే ఆలోచించండి. అదే ప్రజాస్వామ్యంపై గౌరవం ఉండి ఉంటే చంద్రబాబుకు ఫోన్ చేసి, క్షమాపణ చెప్పి.. మా కార్యకర్తలు చేసినాసరే చర్యలు తీసుకుంటానంటే మీ గౌరవం పదింతలు పెరిగేది. దీక్ష చేస్తున్నామంటే డీజీపీలో మార్పు వస్తుందనో, జగన్‌లో మార్పు వస్తుందనో కాదు.. ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఇలా ఎన్ని దాడులు జరిగినా మనలో కసి పెరిగాలే తప్ప ఏ ఒక్కరూ వెనక్కి తగ్గొద్దని పిలుపునిస్తున్నాం' అని మాట్లాడారు.



**రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న ఫ్యాక్షన్ పాలనకు నిరసనగా విజయవాడ,మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న 36 గంటల నిరసన దీక్షలో" శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉత్తర నియోజకవర్గ ఇంచార్జి విజయ్ బాబు ఆధవర్యంలో 54వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షలు కార్తిక్ కుట్టా మరియు నాయకులు పాల్గొని దీక్షకు మద్దతు పలికారు.**

# నేడు అపరాలపై అవగాహన సదస్సు

శ్రీకాకుళం : జిల్లాలో అపరాల పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె. శ్రీధర్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ప్రముఖ అపరాల పరిశోధకులు, విశ్రాంత సంచాలకులు (విస్తరణ) డాక్టర్ ఆళ్లపాటి సత్యనారాయణ పాల్గొంటారని ఆయన చెప్పారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రారంభిస్తారని, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు, వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు డాక్టర్ ఎస్.వి నేతాజీ, రైతులు, అధికారులు పాల్గొంటారని ఆయన చెప్పారు. అవగాహన సదస్సు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం పది గంటలకు ప్రారంభం అవుతుందని శ్రీధర్ పేర్కొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలి

తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు గార్బేజ్‌ను తొలగించడమే కాకుండా దుర్వాసన ఆ ప్రాంతంలో రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుంటూరు వ్యర్థాలనుంచి విద్యుత్ ఉత్పత్తి కర్మాగారం సిద్ధమైందని అధికారులు సీఎం జగన్‌కు వెల్లడించారు.ఎక్కడా కూడా మురుగునీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. నివాస ప్రాంతాల్లో మురుగునీటి నిల్వ లేకుండా చేయాలి. దీన్నొక సవాల్‌గా తీసుకోవాలి. అవసరమైన ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలి. మురుగునీటి శుద్ధి ప్లాంట్లలో అత్యాధునిక విధానాలను పాటించాలి. క్లాప్ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తున్న కమాండ్ కంట్రోల్ రూపంలో సమర్థులైన అధికారులను పెట్టాలి. వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించి వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలి' అని సీఎం అధికారులను ఆదేశించారు.

### మేం ఆధారాలు ఇస్తాం.. పోలీసులు యూనిఫాం తీసేయండి

తెలిసినా పట్టించుకోవడం లేదు.మద్యం రేట్లు భారీగా పెంచారు. రూ.60 మద్యం రూ.200 చేశారు. మత్తుకు బానిసై కొవిడ్ వేళ శానిటైజర్లు తాగారు. అధికారానికి భయపడి సీఎంకు అంతా లొంగిపోవాలా? తెదేపా హయాంలో మద్యం నియంత్రణ పారదర్శకంగా జరిగింది. డ్రగ్స్‌పై తెలంగాణ సీఎం సమీక్ష నిర్వహించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మారుస్తామని అక్కడి సీఎం సమీక్ష చేశారు. సీఎం జగన్‌కు డ్రగ్స్‌పై సమీక్ష నిర్వహించే తీరిక లేదా? డీజీపీకి హైకోర్టు అక్షింతలు వేసినా సిగ్గు అనిపించడం లేదా? రాజకీయం కోసం జగన్ తల్లిని, చెల్లిని ఉపయోగించుకున్నారు. జైలుకెళ్లినప్పుడు జగన్ తన తల్లిని ఊరూరా తిప్పారు. జగన్ తన చెల్లిని జగనన్న బాణం అని యాత్రలు చేయించారు. జగనన్న వదిలిన బాణం ఇప్పుడు తెలంగాణలో తిరుగుతున్నారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రానికేం చేస్తారు? పట్టాభి మాటలకు వైకాపా నేతలు కొత్త అర్థాలు చెబుతున్నారు. వివేకాను నేనే చంపించానని గతంలో జగన్ ఆరోపించారు. జగన్ ఉన్మాదంతో రాష్ట్రాన్ని నాశనం చేయాలనుకుంటున్నారు. కోర్టు చీవాట్లు పెట్టినా, మొట్టికాయలు వేసినా పట్టించుకోని దుర్మార్గుడు జగన్. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ బూతులు మాట్లాడలేదు. సీఎంగా ఉన్నప్పుడు అమరావతికి బస్సులో వెళ్లిన నాపై దాడి చేయించారు. ఫోన్‌లో మాట్లాడేందుకు గవర్నర్, కేంద్ర హోం మంత్రికి సమయం దొరికినా డీజీపీకి టైమ్ దొరకలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉగ్రవాదానికి లొంగిపోవాలా? ఉక్కు సంకల్పంతో కార్యకర్తలు పోరాటానికి సిద్ధం కావాలి. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే కమిషన్ వేస్తా. రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిన వారు ఎక్కడ దాక్కున్నా చట్ట ప్రకారం శిక్షిస్తాం. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ఎన్జీవోలు పోరాటానికి ముందుకు రావాలి. రాష్ట్రాన్ని కాపాడుకుందాం" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. చంద్రబాబు దీక్షకు రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం

*- విజయసాయి రెడ్డికి ఘన సత్కారం*



విశాఖపట్నం : రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ..వారి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు .. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి అన్నారు.. శుక్రవారం ఇక్కడ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఎంపీ విజయసాయిరెడ్డి నీ జాతీయ జర్నలిస్టుల సంఘము కార్యదర్శి.. వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు,, ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలను విజయసాయిరెడ్డి వద్ద శ్రీనుబాబు ప్రస్తావించారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి వీలైనంత మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. అనంతరం విజయ్ సాయిరెడ్డి నీ శ్రీను బాబు ఘనంగా సత్కరించారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉపకార వేతనాలు

**- ప్రతిభకు ప్రోత్సాహం పేరిట అవార్డ్స్ ప్రధానం - నవంబర్ 14 న నిర్వహణకు ఏర్పాట్లు..**

**- నెలాఖరులోగా మార్కుల జాబితాలు అందజేయాలి**





విశాఖపట్నం : విద్యారంగంలో విశేష ప్రతిభను కనబరిచే వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సభ్యుల పిల్లలకు ఉపకార వేతనాలకు సంబంధించి తక్షణమ దరఖాస్తులను అందచేయాలని ఫోరం అధ్యక్షులు , (స్కాలర్ షిప్ ల కమిటీ ఛైర్మన్) గంట్ల శ్రీనుబాబు.. కార్యదర్శి ఎస్. దుర్గా రావులు తెలిపారు . ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా మీడియా మిత్రుల పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది నవంబర్ 14న ప్రతిభకు ప్రోత్సాహం పేరిట జరిగే కార్యక్రమంలో ఉపకార వేతనాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు . శుక్రవారం డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల " సమావేశంలో శ్రీనుబాబు మాట్లాడుతూ విద్యారంగంలో ప్రతిభ కనబర్చిన బాలలకు నగదు , జ్ఞాపిక , ప్రశంసా పత్రాలను అందించి ప్రోత్సహించనున్నట్లు చెప్పారు . ఈ స్కాలర్షిప్స్ కోసం ఎల్.కె.జీ నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు చదివిన విద్యార్థులు 2019-20 విద్యా సంవత్సరంలో అర్ధ సంవత్సరం ( ఆఫ్ ఇయర్లీ ) మార్కుల జాబితాలను , వీజెఎఫ్ సభ్యత్వ వివరాలను తెలియజేస్తూ. అక్టోబర్ 30 లోగా డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్ క్లబ్ కు దరఖాస్తులను అందజేయాలని కోరారు.. ఇప్పటికే చాలా మంది జర్నలిస్ట్ లు తమ పిల్లలుకు సంబందించి జాబితాలు అందచేశార న్నారు.. మిగిలిన వారు కూడా వెంటనే అంద చెయ్యాలని కొరారు... కోవిడ్ -19 నిభ%శీ%దనలు పరిగణలోకి తీసుకొని ఈ ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వీరు చెప్పారు . స్కాలడ్ షిప్ కమిటీలో టి.నానాజీ , పి.ఎన్.మూర్తిలు ఉప ఛైర్మన్లు గా వ్యవహరించనున్నారు . వీరితో పాటు కమిటీ సభ్యులు కూడా ఉంటారన్నారు . ఇక మీడియా అవార్డుల కమిటీ చైర్మన్ అర్ నాగరాజు పట్నాయక్ మాట్లడుతూ ఈ ఏడాది కపిల గోపాల రావు అవార్డ్ తో పాటు 32 కేటగిరిల్లో అవార్డ్స్ ప్రధానం చేస్తున్నట్లు చెప్పారు..అతిథుల చేతులమీదుగా నగదు బహుమతులు .. ప్రశంసా పత్రాలు.. జ్ఞాపికలు..అందిస్తామన్నారు.. ప్రింట్.. ఎలక్ట్రానిక్.. ఫోటో.. జర్నలిస్ట్ లు తో పాటు విడియో జర్నలిస్ట్ లు . వెబ్ జర్నలిస్ట్ లుకు అవార్డ్స్ అందిస్తామన్నారు.. దాడి రవికుమార్ ఉప ఛైర్మన్ గా వ్యవహరిస్తారని. త్వరలోనే అవార్డుల ప్రధానం వివరాలను పూర్తి వివరాలతో తెలియజేయడం జరుగుతుందని నాగరాజ్ తెలిపారు. స్కాలర్ షిప్స్ లో . స్టేట్ , సీబీఎస్ఇ రెండు విభాగాల్లోనూ స్కాలర్ షిప్లు ఎప్పటిలాగానే అందజేస్తామన్నారు . . ఈ కార్యక్రమంలో వీజెఎఫ్ ఉపాధ్యక్షులు , మీడియా అవార్డుల కమిటీ ఛైర్మన్ ఆర్.నాగరాజు పట్నాయక్ . మరో ఉపాధ్యక్షులు టి.నానాజీ , జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్ , కోశాధికారి పిఎన్ . మూర్తి , కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు , , ఎమ్ఎస్ఆర్ ప్రసాద్ , దొండా గిరిబాబు , పి.దివాకర్ రావు , మాధవరావు , డేవిడ్ , గయాజ్ , శేఖర్ మంత్రి.. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# రెండవ రోజు కొనసాగుతున్న జన ఆగ్రహ దీక్ష...



పాడేరు : రెండోరోజు కొనసాగుతున్న, వైసీపీ జన గ్రహ దీక్ష ప్రశాంతంగా కొనసాగింది. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను పక్కదోవ పట్టిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుచరుడు అధికార ప్రతినిధి పట్టాభిరాం తమ సీఎం జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అలాగే ఎట్టి పరిస్థితులు మా సీఎం కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కోవిడ్ తరుణంలో కూడా సీఎం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు న్యాయం చేసేలా కృషి చేశారు. ఇలాంటి మనిషి పై మీరు బురద జల్లడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. ఈ అనుచిత వ్యాఖ్యలు వెనకు తీసుకోకపోతే ఈ దీక్ష ఇలాగే కొనసాగిస్తామని చెప్పారు.రాష్ట్ర లో జగనన్న సుపరిపాలన జరుగుతుంటే రాష్ట్ర పతి పరిపాలన విధించాలని కోరడం విచిత్రంగా ఉందని తెలిపారు. టీడీపీ కి ఇప్పుడు23 సీట్లు ఉన్నాయని, రాబోయే ఎలక్షన్ నీకు వచ్చేది రెండు సీట్లు మాత్రమే అని జోష్యం చెప్పారు. అలాగే శిబిరంలో చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు. అలాగే చంద్రబాబు కు పట్టాభి రాం గతే పడుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నెంబర్ నర్సింగరావు, ట్రైకార్ చైర్మన్ చైర్మెన్ బుల్లిబాబు, 11 మండల జెడ్ పి టి సి లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు ,వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**CHANGE OF NAME**

I, GEDDAM ASHA (Old Name), W/O. GEDDAM CHINNA SRINUBABU R/o. D.No.4-31, SC COLONY, ROWTHULAPUDI, EAST GODAVARI. Change my name from GEDDAM ASHA (Old Name) to CHAMANDRA ASHA (New Name) hence forth I am being Called as CHAMANDRA ASHA for all purpose.

# ఆచార్యులు నిబద్ధతతో పనిచేయాలి

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



వీసీ ప్రసాద రెడ్డి నుంచి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి

ఏయూ : ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆచార్యులు నిబద్ధతతో సేవలు అందించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు.

క్రిష్ణా విశ్వవిద్యా లయం జర్నలిజం విభాగ బోధన సిబ్బందిని ఆంధ్రవిశ్వ విద్యాలయం లోకి విలీనం చేయడంతో ఏయూకు వచ్చిన డాక్టర్ టి.విజయలక్ష్మికి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా శుక్రవారం తన కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నాక్‌కు సమాయత్తం అవుతున్న తరుణంలో ఆచార్యుల సేవలు ఎంతో కీలకంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగం బిఓఎస్ చైర్మన్, జర్నలిజం ఇంచార్జి విభాగాధిపతి ఆచార్య చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోకపోతే తెదేపా కు ప్రజలే బుద్ధి చెబుతారు

## - విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యన్నారాయణ




గాజువాక : పాతగాజువాక కూడలి లో నియోజక వర్గం వైకాపా శ్రేణులు తలపెట్టిన ''జనాగ్రహ దీక్ష'' ను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యన్నారాయణ శుక్రవారం సందర్శించారు.

టీడీపీ నాయకులు చంద్రబాబునాయుడు, పట్టాభిలు సంస్కారహీనులని, మతిస్థిమితం కోల్పోయి పిచ్చి పేలాపన పేలుతున్నారని దీన్ని వైకాపా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నాయకులు దేవన్ రెడ్డి, వంశీరెడ్డి, వివిఎన్ ఎం రాజా,చందు, కేబులు మూర్తి, ఇళ్ళ ప్రసాదు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

# కొమరం భీం చిత్రపటానికి ఘన నివాళులు



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కొమరం భీం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పిలుపు మేరకు బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మురళీమోహన్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.రాజారావు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం, ఆదివాసీలపై జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడిన కొమరం భీం జల్, జంగిల్, జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచిపోయారని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు, సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.విజయానంద రెడ్డి, సాగి కాశీవిశ్వనాథ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగపతి రాజా బహదూర్, బీజేపీ రాష్ట్ర ధార్మిక సెల్ మెంబెర్ విజయశంకర్ ఫణింద్ర, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లాసెట్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

విశాఖపట్నం : లాసెట్‌లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో నగరంలోని శివాజీపాలేనికి చెందిన వై.గీతిక పీజీ సెట్‌లో ప్రథమ ర్యాంకు సాధించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ పూర్తిచేసిన ఆమె న్యాయమూర్తిగా ఎదగాలన్నది తన ధ్యేయమని తెలిపింది. కాగా ఇదే కోర్సులో పీఎం పాలేనికి చెందిన పి.మనోజ్‌కుమార్ ఆరో ర్యాంకు సాధించాడు.

ఐదేళ్ల ఎల్ఎల్‌బీ ప్రవేశ పరీక్షలో జిల్లాలోని మాకవరపాలెం మండలం వజ్రగడ గ్రామానికి చెందిన కె.నిర్మలాభారతి నాలుగో ర్యాంకు సాధించింది.

**IN THE HONOURABLE COURT OF MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**M.V.O.P. 46/2020**

**Between :**
**Kadagala Nagaraju ...Petitioner**
**And:**
**1. K.Madhusudhana Rao**
**2. K.Rama Rao ...Respondents**
**To**
**2ND Respondent : K.Rama Rao, S/o.Sanyasi Naidu, aged not Known to the petitioner, but Major, resident of D.No.18-19, Pedagadili, Visakhapatnam. Owner of the car bearing registered NO.AP31CD1963**

**NOTICE**

Please take notice that the above petition was filed by the petitioner against you and other respondent for seeking compensation with costs and for such other relief or reliefs and the Honourable court was pleased to order notice to you through this publication. Hence you are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed by you, on **10-11-2021,** at **10-30 A.M.,** If you are fail to appear before the Honourable Court as stated above on that day the matter will be heard in your absence and necessary orders will be passed.

**Adjournment Date : 10-11-2021**

**P.JANARDHANA RAO**
**Advocate**
**# 2-7-23, 2nd Floor,**
**Sector-IX, M.V.P.Colony,**
**Visakhapatnam.**
**Phones : 9182424381**
**9440144081**

Visakhapatnam
Date : 21-10-2021

**డాక్యుమెంట్స్ పోయినవి**

**నేను ఈ దిగువ అడ్రస్‌లో నివశిస్తూయున్నాను. తేది 13-10-2021 మధ్యాహ్నం 12.30 ని॥లకు నా ఇంటి దగ్గర నుంచి జగ్గు జంక్షన్ కణితిరోడ్డులో గాజువాక మార్కెట్‌కు నా భర్తతో పాటు ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళ్లు సరికి నాతో పాటు తీసుకెళ్లిన, ప్లాస్టిక్ కవర్ బ్యాగు పడిపోయినది. అందులో జెరాక్స్ తీయించడానికి తీసుకెళ్లిన దిగువ డాక్యుమెంట్స్ పోయినవి. ఎవరికైనా దొరికినట్లయితే దిగువ అడ్రస్‌లో అందజేయగలరని కోరుతున్నాను.**

**1) House Tax Book bearing D.No.6-48-1/4, Assessment No 10863557859 - original**
**2) House Patta RC 3865/2016 vsp, No.10016050423 Extent 42.91 Sq.Yds - original**
**3) Promissory Notes with Signatures - 4 Nos.,**
**4) white papers affixed with stamps - 4 Nos**
**5) Cheques of SBI, Kanithi Road Branch - 2 Nos**
**6) Blank 100/- stamp paper S.No.2593/2-8-2019**

**Chiluvuri Padmavathi,**
**W/o.Chiluvuri Satyanarayana Varma,**
**D.No: 6-5-5, Drivers Colony, 70th ward,**
**Old Gajuwaka, Visakhapatnam 530026.**
**Cell : 99480 65788**
**9618740279**

# మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే జగనన్న ఏకైక లక్ష్యం

## ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల



పరవాడ : పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ లో గురువారం జగనన్న స్వచ్ఛ సంక ల్పం కార్యక్రమం గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ఆధ్యకతన గ్రామ సభ ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రతమెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ జగనన్న సంకల్పం అన్నారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు, ఎంపీటీసి అర్జిల్లి రవి దేవి, పంచాయతీ సెక్రటరీ సోమునాయుడు, కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, మాజీ ఎంపీటీసి చింతకాయల అమ్మోరు, ఉపసర్పంచ్ సూరాడ పెండయ్య సచివాలయం సిబ్బంది మరియు గ్రామ వాలంటీర్లు వార్డ్ మెంబర్ డ్వాక్రా సిఐ లు గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంనకు నిత్య అన్నదాన పథకంనకు స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ వారు 1,01,116 లు అందజేత



విశాఖపట్నం : బురుజుపేట లో వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పదకమునకు స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ విశాఖపట్నం వారు 1,01,116 లు చెక్కు రూపంలో విరాళం కార్య నిర్వహణాధికారి వారికి అంద చేయుట జరిగినది. ఈ కార్య క్రమంలో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, మరియు డైరెక్టర్లు పాల్గొనడం జరిగినది.

## ఓపెన్ స్కూల్ లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



దేవరాపల్లి : ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ( ఓపెన్ స్కూల్ ) లో పదవ తరగతి, ఇంటర్మీ డియట్ ప్రవేశానికి దర ఖా స్తులు స్వీకరిస్తున్నట్లు దేవరా పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బి చంద్రశేఖర్ తెలిపారు. శుక్ర వారం ఆయనతోపాటు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొరు ప్రోలు స్వామి నాయుడు, సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షుడు కొరు ప్రోలు శ్రీను సంయుక్తంగా దీనికి సంబంధించి గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ పదవ తరగతి ప్రవేశానికి ఎటువంటి విద్యార్హత అవసరం లేదని, కేవలం 14 సంవత్సరాలు నిండిన వారంతా అర్హులన్నారు. బడి మధ్యలో మానేసిన వారికి మహిళలకు, వృత్తి వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఆర్మీ ఉద్యోగానికి కూడా అర్హత ఉంటుందన్నారు. అలాగే ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ పొందడానికి 15 సంవత్సరాలు నిండి పదో తరగతి పూర్తయిన వారు అర్హులు. ఇంటర్మీడియట్ లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం తో పాటు హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు ఉంటాయన్నారు. సెలవు దినాల్లో మాత్రమే ముఖా ముఖి తరగతుల నిర్వహణ ఉంటుందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, స్వయం అధ్యయన సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

# రావాడలో రైతు భరోసా కేంద్రానికి శంకుస్థాపన

## ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ బంధం హాజరు



పరవాడ : పరవాడ మండలము రావాడ పంచాయతీలో రైతు భరోసా కేంద్రానికి శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడ వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరావు (బిఎన్ అర్ )వ్యవసాయ మండల సలహకమిటి చైర్మన్ కోనరామారావు హజరై వీళ్ళు చేతులు మీదగా శంకుస్దాపన చేసారు. అనంతరము వీళ్ళు మాట్లడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ది వైసిపితోనే సాద్యపడుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామఅద్యక్షులు కావలివాసు, రావాడ ఎక్స్ ఎం పి టి సి కావాలి రాజు, కావాలి అప్పల రాజు , (వియస్ పి)రావాడ వ్యవసాయసలహా కమిటీ చైర్మన్ కావలి వెంకట అప్పలరాజు, గిరి హేమచంద్ర నాయుడు, జమ్ముల అశోక్ కుమార్, మరియు సచివాలయం సిబ్బంది మండల ఇంజనీరింగ్ అధికారులు మరియు రావాడ సెక్రెటరీ గారు అనకాపల్లి లక్ష్మణరావు తథితర్లు పాల్గోన్నారు.

# సీఎం కప్ జిల్లా వాలీ బల్ విజేతలుగా చంద్రంపాలెం విద్యార్థులు





మధురవాడ : చదువుల్లోనే కాదు ఆటల్లోనే కూడా చంద్రంపాలెం హై స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటి క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్నారు. గురువారం శాప్ ఆధ్వర్యంలో ఆంధ్రయూనివర్సిటీ గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా వాలీ బల్ పోటీలలో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధునులు సీఎం కప్ ను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలనుండి విద్యార్థులు పాల్గనగా భీమిలి నియోజకవర్గం నుండి మహిళల విభాగంలో చంద్రంపాలెం జిల్లా పరిషత్ పాఠశాల నుండి పాల్గొని గాజువాక,విశాఖ నార్త్, వెస్ట్,తదితర టీములపై విజయం సాధించి సీఎం కప్ కైవసం చేసుకున్నారని పాఠశాల పీడీ పెంటకోట రాము తెలిపారు. అనంతరం రాష్ట్ర పర్యాటక,క్రీడల శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్, శాప్ చైర్మన్ ప్రభాకరరెడ్డి, ఏయూ విసి ప్రసాద్ రెడ్డి, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, తదితరులు విజేతలకు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఎచ్ఎంలు రాజాబాబు, జయప్రద, స్కూల్ కమిటీ ఛైర్పర్సన్ మీనా, ఉపాధ్యాయాలు, సిబ్బంది తదితరులు అభినందించారు.

# విజయభాను సంపాదకీయం

## పురాతత్వాన్ని తవ్వితీద్దాం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయా లున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావెట్‌స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

## 75వ వార్డులో సైనింగ్ బ్లూస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విండ్ బాల్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలు ప్రారంభం



గాజువాక : 75వ వార్డులో సైనింగ్ బ్లూస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 26వ తేదీన జరగబోవు తిప్పల దేవన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కోరాడ సమతా నగర్ గ్రౌండ్లో విండ్ బాల్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలను ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్, న్యాయవాది అండీ బోయిన లక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ ఇన్చార్జ్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్,గాజువాక యువత,అందరి ఆదరాభిమానాలు పొందిన యువ నాయకుడు తిప్పల దేవన్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గం ప్రజలందరూ ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. పాల్గొన్న క్రీడాకారులకు అల్ ది బెస్ట్ తెలిపారు. అన్ని గ్రామాల నుంచి 50 క్రికెట్ టీం పాల్గొన్నాయని గెలిచిన టీమ్స్ కి దేవన్ రెడ్డి పుట్టినరోజు 26వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండి బోయిన అప్పారావు , జెర్రిపోతుల గోవింద గౌడ్ సైనింగ్ బ్లూస్ టీమ్ మెంబర్స్ జెర్రిపోతుల సురేష్, గొరుసు మనోజ్ రెడ్డి, నమ్మి శ్రీనివాస్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



కోరుకొండ సాంబశివరావు తనయుడు రేవంత్ కోరుకొండ దర్శకత్వంలో నిర్మించిన నాట్యం మూవీ రిలీజ్ ఫంక్షన్, అనకాపల్లి షిర్డీ సాయి, పర్తి సాయి థియేటర్ లో అనకాపల్లి స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్, హీరోయిన్ సంధ్యా రాజు, దర్శకుడు రేవంత్ కోరుకొండ, రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాస రావు మరియు ఇతర ప్రముఖులు

## గృహ నిర్మాణాల వేగం పెంచాలి

శ్రీకాకుళం : గృహ నిర్మాణాల వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ గృహ నిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మందస మండలంలో పలు జగనన్న కాలనీ లే అవుట్ లను, గృహ నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. లేఅవుట్ల పరిస్థితి, గృహ నిర్మాణ ప్రారంభ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ లలో మౌలిక వసతులు పరిస్థితిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు కల్పన, నీటి సరఫరా పరిస్థితి, ఇంకా పూర్తి చేయాల్సిన పనులపై పూర్తి స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.

## పేదరికాన్ని పారద్రోలడానికి సంక్షేమ పథకాలు - స్పీకర్ తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం (సరుబుజ్జిలి) : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదరికాన్ని పారద్రోలడానికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని స్పీకర్ తమ్మినేని అన్నారు. వైయస్సార్ ఆసరా రెండో విడత సంబరాలు కార్యక్రమంలో భాగంగా సరుబుజ్జిలి మండలం రొట్ట వలస గ్రామంలో శుక్రవారం ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ స్పీకర్ తమ్మినేని పాల్గొన్నారు. అధికంగా పాల్గొన్న మహిళా సంఘాలు ముందుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సరుబుజ్జిలి మండలంలో 611 సంఘాలకు 4 కోట్ల 50 లక్షల రూపాయల నమూనా చెక్కును డ్వాక్రా చెల్లెమ్మలకు స్పీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో అనేకమంది ముఖ్యమంత్రులను చూశానని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇంత పరిణితి చెందిన ముఖ్యమంత్రి చూడలేదని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో ప్రామాణికం కలిగిన పాలన అందిస్తున్నారని, అర్హత ప్రామాణికంగా పాలన సాగిస్తున్నారన్నారు. పిల్లలను బడికి పంపిస్తే ఆ పిల్లలకి ఉన్నత చదువులు చదివిస్తానని చెప్పి విద్య కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తన సుదీర్ఘ పాదయాత్రలో డ్వాక్రా అక్కాచెల్లెళ్లకు రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చి ఆ హామీ ప్రకారం రెండో విడత డ్వాక్రా అక్క చెల్లెమ్మల ఖాతాల్లో నేడు నగదు జమ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.వి.జి.సత్య నారాయణ, వైస్ ఎంపీపీ శివానందమూర్తి (బాబు), జెడ్పిటి సి సురవరపు నాగేశ్వరరావు, బెవర మల్లేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు కోవిలాపు శేఖర్, స్థానిక సర్పంచ్ ముడాడ్ల రమణ, అధికారులు పాల్గొన్నారు.





## పంచాంగం

| మాసం : ఆశ్వీయుజ; తిథి : తదియ రా.12.11; కృత్తిక రా.8.28; వ.ఉ.7.15 ల 9.00. | శనివారం 23-10-2021 |
|---|---|

**మేషం** : ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. **వృషభం** : బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిధునం** : దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరట నిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు చవి చూడాల్సి వస్తుంది. **కర్కాటకం** : వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకుబడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుం బీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. **సింహం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. **కన్య** : ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసి రాగలదు. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరిస్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. **తుల** : నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు.. **వృశ్చికం** : రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కను పరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. **ధనుస్సు** : ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమా లకు సహాయ సహకారాలు అందిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. **కుంభం** : వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. **మీనం** :సత్కాలం ఆసన్నమైంది, మీ ఆలోచనలు, పథకాలు అమలు చేయండి. అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యో గస్తులు యూనియన్ కార్య కలాపాల్లో తలమునకలై ఉంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన లభిస్తుంది.

## షిర్డీ 'సాయిబాబా' జీవిత చరిత్ర



( గత తరువాయి)

పట్టి ఓడిపోయిన తరువాత బాబాలో చాలా మార్పు వచ్చింది. సూఫీ ఫకీరులలాగా మోకాళ్ళ వరకు ఉండే 'కఫనీ', తలకు టోపీలాగా చుట్టిన గుడ్డ ధరించడం మొదలుపెట్టారు. ఇలా ముస్లిం ఫకీరులా ఉండే బాబాకు స్థానిక హిందువులనుండి కొద్దిపాటి ప్రతిఘటన కూడా ఎదురయ్యింది.

1918లో తన మరణం వరకు సాయిబాబా షిరిడీలోనే ఉన్నారు. ఒక పాత మసీదును తన నివాసం చేసుకొన్నారు. యాచన అతని వృత్తి. మసీదులో ధునిని వెలిగించారు. అందులోనుండి విభూతిని తీసి తన దర్శనానికి వచ్చేవారికి పంచే వారు. అది తమకు రక్షణ ఇస్తుందని భక్తులు నమ్మేవారు. వచ్చిన వారికి ఉపదేశాలు, ధర్మ బోధలు చేసేవారు. చాలా మహత్తులు చూపించే వారని భక్తులు చెబుతారు. స్వయంగా వండి ప్రసాదాన్ని పంచేవారు. ఉత్సవాలలో పాల్గొనేవారు. ఒకోమారు విపరీతంగా కోపం చూపేవారు.

1910 తరువాత సాయిబాబా పేరు దేశమంతటా తెలిసింది. గొప్ప మహత్తులు చూపే సాదువనీ, లేదా అవతారమని విశ్వసించే భక్తులు పెక్కురు బాబా దర్శనానికి రాసాగారు.16 అక్టోబరు 15, 1918 మధ్యాహ్నం 2.30కి బాబా తన భక్తుని వడిలో మహా సమాధి చెందారు. ఆయన దేహం బూటెవాడలో ఖననం చేయబడింది. అక్కడే 'సమాధి మందిరం' నిర్మించబడింది.

### ముఖ్యమైన శిష్యులు

సాయిబాబా తన మార్గానికి, ఉపదేశాలకు చెందిన సంస్థాగత ఏర్పాట్లు ఏవీ చెయ్యలేదు. ప్రత్యేకించి తన శిష్యులు అని చెప్పుకొనే వ్యవస్థ కూడా ఏమీ లేదు. ఆయన అందరికీ చెందినవారు. సకోరీకి చెందిన ఉపాసనీ మహారాజ్, అహమ్మద్ నగర్‌కు చెందిన మెహర్ బాబా వంటి సాయిబాబా భక్తులు ప్రసిద్ధులయ్యారు.

శ్రీ సాయిబాబా జీవిత సమయంలో కొందరు భక్తులు ఆయనను సదా అంటిపెట్టుకొని ఉన్నారు **వారిలో ముఖ్యులు:** మహాల్సాపతి, హేమాండ్ పంతు, శ్యామా, తాత్యా.

### బోధనలు

మసీదు గొడకానుకొని ఉన్న సాయిబాబా, భక్తులతోడుగా తన దైనిక వ్యవహారాలలోను, బోధనలలోను సాయిబాబా హిందూమతానికి చెందిన సంప్రదాయాలనూ, ఇస్లాం సంప్రదాయాలనూ కూడా పాటించారు. నమాజ్ చదవడం, అల్-ఫతీహా మననం, ఖొరాన్ అధ్యయనం వంటి ఆచారాలను ప్రోత్సహించారు కాని చాలా ఇతర ఆచారాలను పాటించలేదు. ఆయన దుస్తులు కూడా సూఫీ ఫకీర్ తరహాలోనే ఉండేవి. మతం, కులం వంటి భేదాలపై ఆధారపడిన విద్వేషాలను పూర్తిగా వ్యతిరేకించారు. అలాగే సనాతన ఛాందస సంప్రదాయాలను, ఏ మతానివైనా గాని, ఖండించారు. తాను ఫకీరుగా ఉన్నా తన అనుయాయులను సామాన్య గృహస్థ జీవనం గడపమని చెప్పారు. ప్రార్థన, భగవన్నామస్మరణ, పుణ్యగ్రంథ పఠనం-వీటిని ప్రోత్సహించారు. ఖొరాన్ చదువమని ముస్లిములకూ, రామాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రం వంటివి పారాయణం చేయమని హిందువులకూ ఉపదేశించారు. నీతి బద్ధమైన జీవనం గడపమనీ, ఇతరులను ప్రేమించి సహాయం చేయమనీ చెప్పారు. తన భక్తులకు రెండు ముఖ్యమైన లక్షణాలు అలవరచుకోమని పదేపదే చెప్పారు - అవి శ్రద్ధ (విశ్వాసం, భక్తి, దీక్ష), సబూరి (ఓర్పు, సాధన). నాస్తికత్వాన్ని తప్పు పట్టారు. అశ్రద్ధ చేయకుండా బాధ్యతలు నెరవేర్చాలనీ, వ్యామోహానికి లొంగకుండా తృప్తులు కావాలనీ ఉపదేశించారు. రెండు మతాల గ్రంథాలనూ సాయిబాబా ఆదరించి వ్యాఖ్యానించారు. వాటిపై ఆయనకు లోతైన పరిజ్ఞానం ఉందని ఆయనతో ఉన్నవారు చెప్పారు. హిందూ మత విషయాలపై బాబా వ్యాఖ్యానాలలో అద్వైతం, భక్తి అంశాలు కలగలిసి ఉండేవి. తన నివాస స్థానమైన మసీదుకు ద్వారకామాయి అని పేరు పెట్టుకున్నారు. భగవంతుడు అంతటా, అందరిలోనూ ఉన్నాడ నేది బాబా బోధనలలో ఒక ముఖ్యాంశం. సాయిబాబా ఉపదేశాలు ఇస్లామిక్ సిద్ధాంతాలకూ, ఉపనిషత్సూత్రాలకూ కూడా సరిపోతాయి.

ఈ లోకం నశ్వరమనీ, భగవంతుడిచ్చే మోక్షమే శాశ్వతమనీ చెప్పారు. సాధనలో గురువు ప్రాముఖ్య తను గురించీ, గురువునే దేవుడిగా భావించమనీ పదేపదే చెప్పారు. పూర్వపు కర్మల కారణంగా వివిధ ఫలితాలు సంభవిస్తాయని కూడా చెప్పారు. సాయిబాబా రచించిన గ్రంథాలేవీ లేవు. సాయిబాబా బోధనలు మౌఖికంగానే శిష్యులకు లభించాయి. అవి పెద్ద పెద్ద ఉపన్యాసాలు కావు. సమయానుసారంగా చేసిన చిన్న చిన్న ఉపదేశాలు. తన వద్దకు దర్శనానికి వచ్చిన వారిని తరచు సాయిబాబా దక్షిణ అడుగుతుండేవాడు. అలా వచ్చిన ధనాన్ని పేదలకు పంచిపెట్టేవారు.

సంకీర్తన

# బీజేపీ జిల్లా ధార్మిక సెల్ నూతన కార్యవర్గం నియామకం



భీమునిపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా ధార్మిక సెల్ నూతన కార్యవర్గం నియామకం శుక్రవారం నిర్వహించారు.. జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ లయన్ డాక్టర్ సత్తరవు వాయునందనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎంఎల్సి పివిఎన్.మాధవ్ మరియు బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్య క్షులు రవీంద్ర మేడపాటి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ధార్మిక సెల్ యొక్క విశిష్టత మరియు దేవాలయాల పరిరక్షణ, దేవాలయాల యొక్క ఆవశ్యకత, సంస్కృతి సంప్రదాయాలకు ఎటువంటి సమస్యలు వచ్చిన ధార్మిక సెల్ ముందుండి పరిష్కరిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ జిల్లా ధార్మిక సెల్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేవాలయాల పైనా మరియు దేవతా మూర్తులపైనా దాడులు ఎక్కువయ్యాయని ఇటువంటి దాడులను ఖండిస్తూ దేవాలయాలను సంరక్షించే విధంగా బీజేపీ ధార్మిక సెల్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ధార్మిక సెల్ మెంబెర్ విజయశంకర్ ఫణింద్ర, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దేనంకొండ కృష్ణంరాజు, వర్రే లలిత మరియు నూతనంగా నియమింపబడిన ధార్మిక సెల్ సభ్యులు కె. మంజుల, పి.భారత్ కుమార్, కె.శ్రీనివాస్, వి.విజయ కుమార్, యన్.ఉమ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా యువమోర్చా విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో థ్యాంక్యూ మోడీ జీ కార్యక్రమం







విశాఖపట్నం : భారతీయ జనతా యువమోర్చా విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలకు ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించడంలో ఉచిత వాక్సిన్ ప్రక్రియలో భాగంగా నేటికి వంద(100) కోట్ల వ్యాక్సినేషన్ పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు కేతినేని సురేంద్రమోహన్ పిలుపు మేరకు యువ మోర్చా విశాఖ జిల్లా అధ్యక్షుడు కాళ్ళ అశోక్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం ద్వారకా నగర్ లో శ్రీ క్రిష్ణ విద్యా మందిర్ మరియు బివికె కాలేజ్ యందు థ్యాంక్యూ మోడీ జీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి విశ్వ తేజ, రాష్ట్ర నాయకులు నరేంద్ర, కిరణ్, ఐఎస్ఎన్. వంశీ రాజు, జిల్లా నాయకులు వై.శ్రీధర్, ప్రసాద రుద్ర రాజు, సాయి, శ్రీరామ్ మూర్తి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు తీరు అప్రజాస్వామికం




గాజువాక : ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని నోటితో చెప్పలేని భాషలో తిట్టడమే కాక రాష్ట్ర బంద్‌కు పిలుపిచ్చి, అది విఫలం కావడంతో 36 గంటల దీక్షకు దిగాలన్న చంద్రబాబు నిర్ణయం అప్రజాస్వామికమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మండిపడ్డారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పై టిడిపి నాయుకులు చేసిన వ్యాఖ్య లకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలనే డిమాండ్‌తో గాజు వాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 08:00 నుండి పాత గాజువాక జంక్షన్ లో 48 గంటల జనహగ్ర దీక్ష లో భాగంగా 2వ రోజు కూడా (కరోనా నిబంధనలు పాటిస్తూ) "జనాగ్రహ దీక్ష" కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాగిరెడ్డి తెదేపా నాయకుల తీరును ఎండగట్టారు వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో డీసీఎంస్ చైర్మన్ పల్లా చిన్న తల్లి, కార్పొరేటర్లు చందు, రాజన రామారావు, నరసింహ పాత్రుడు, ఇమ్రాన్. వార్డ్ ఇంచార్జెస్ కోమటి శ్రీనివాస్, దొడ్డి రమణ, కార్పొరేషన్ సివిల్ సప్లై డైరెక్టర్ మొల్లి చిన్నా, రజక కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ, ఎంప్లాయిస ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ భోగాది సన్నీ, చిత్రడ వెంకట రమణ, గొందేసి మహేష్ రెడ్డి, గొందేసి ప్రభాత రెడ్డి, కోనేటి శ్రీను, బొడ్డ గోవింద్, మహిళ నాయకులు రోజా రాణి, శిరీష, నిర్మలా రెడ్డి, మైనార్టీ నాయకులు, మహిళలు,వైస్సార్సీపీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ పర్యటనలో అవార్డుల పంట పండించిన వైస్సార్ జగనన్న జాతీయ సేవా ట్రస్ట్



అనంతగిరి : ఎన్.ఐ.ఏ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన హ్యూమంటేరియన్ జాతీయ అవార్డు లకు ఎంపికైన 14రాష్ట్రాలలో 250మందికి జాతీయ అంతర్ జాతీయ అవార్డ్స్ లభించాయి .లండన్ దుబాయ్ వంటి దేశాలకు సంబంధించిన ప్రముఖులు హాజరు అయ్యారు. వై యస్ అర్ జగనన్న జాతీయ సేవాట్రస్ట్ జాతీయ అధ్యక్షులు శ్రీ జొరెపల్లి నరసింహులు ఆంధ్రయ్యకి కేంద్ర మంత్రి, ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కోర్పరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం జాతీయ అవార్డు అందుకున్నారు.

ఈ సమావేశమనకు వై యస్ అర్ జగనన్న జాతీయ సేవాట్రస్ట్ జాతీయ వర్కింగ్ అధ్యక్షులు శ్రీ యన్ సురేంద్రరాజ్ రెడ్డి, విశాఖపట్నం జిల్లా వర్కింగ్ ప్రధాన కార్యదర్శి గుజ్జెల మధుసూదన్ అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు ఆంధ్రయ్య గారికి శుభాకాంక్షలు తెలియ చేసారు. త్వరలో దిల్లీ లో జరగనున్న కార్యక్రమంలో మరల30 మందితో కూడిన సభ్యులు ఢిల్లీ వెళ్తుందని జాతీయ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సురేంద్రరాజ్ రెడ్డి మీడియాకు విన్నవించారు. జాతీయ, రాష్ట్ర కమిటీలకు అభినందనలుతెలియజేశారు.




జనాగ్రహదీక్ష లో సంఘీభావం తెలిపిన రాష్ట్ర బి.సి.సెల్ కార్యదర్శి అక్కరమాని మంగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి




జనాగ్రహ దీక్ష చేస్తున్న మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు కి వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం, యువజన విభాగం సంఘీభావం

## నేడు వెనుకబడిన కులాల సంక్షేమ
# సేవా సంఘ రాష్ట్ర స్థాయి సమావేశం

**ముఖ్యమైన పదవులు యొక్క నియామక పత్రాలను నేడు ప్రముఖుల చేతుల మీదుగా అందజేత**

విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం మరియు ఈ నెల దసరా రోజున ప్రకటించబడిన రాష్ట్ర స్థాయి కార్యవర్గం మరియు ముఖ్యమైన పదవులు యొక్క నియామక పత్రాలను ప్రముఖుల చేతుల మీదుగా ఈ నెల 23వ తేదీ అనగా నేడు శనివారం ఉదయం 10 గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర గల సెంట్రల్ లైబ్రరీ లో అందజేయడం జరుగుతుంది అలాగే అదే కార్యక్రమంలో మన సంఘం భవిష్యత్ కార్యాచరణ విధి విధానాలు తెలియజేయడం ఇప్పటివరకు బీసీల కోసం కృషి చేసినవారికి సత్కరించడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమానికి మన బీసీ సంఘం సభ్యులందరూ తప్పక హాజరయ్యే విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాను.



బీసీ కులాల సంక్షేమ సేవా సంఘ అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్

# అనంతగిరి మండలం లో గ్రామ వాలంటరీ పోస్టులు భర్తీకీ నోటిఫికేషన్లు జారీ

అనంతగిరి : అనంతగిరి మండలం లో గ్రామ వాలంటీర్ల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది అర్హత కలిగిన అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలెనని మండలం పరిషత్ అభివృద్ధి అధికారి నగేష్ తెలిపారు. 20.10.2021నుండి 24.10.2021 వరకు నమోదు చేసుకోవాలని అభ్యర్థి దరఖాస్తు చేసుకునే సమయమునకు 10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి మరియు అభ్యర్థి వయసు.18 సంవత్సరములు పైబడి 35 సంవత్సరం లోపు ఉండ వలయును అభ్యర్థి గ్రామపంచాయతీ వారిగా ఖాళీల వివరములు, అనంతగిరి. క్లస్టర్.13 కాశీపట్నం. క్లస్టర్.7 గంపర్తి. క్లస్టర్.15 పెద్ద బిడ్డ.క్లస్టర్.10.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువై యున్న వనదుర్గమ్మ అమ్మ వారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నే శ్వర పూజ,పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జ వ ము ల , న వ్ర వ తి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్య క్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్, కూచిభట్ల. ప్రసాద్, మహేంద్రవాడ.జగదీష్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# మధ్యాహ్న భోజనం నిర్వహణపై
## అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు

దేవరాపల్లి : మధ్యాహ్నం భోజనం నిర్వహణ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులు అశ్రద్ధ చేస్తే చర్యలు తీసుకుంటామని మధ్యాహ్న భోజన పథకం ఏ. డి ఎం. రామరాజు అన్నారు. మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం వెలుగు కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం అమలు చిత్తశుద్ధితో బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఏ పాఠశాలలో నైనా నిర్వహణ బాగోలేకపోతే వారిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమన్నారు. ఆడపిల్లలకు నేప్కిన్లు పంపిణీలో ఇన్సులేటర్ తప్పక వాడాలి అన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి అన్నారు. అనంతరం దేవరాపల్లి, కాశీపురం హైస్కూల్ లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం నిర్వహణను పరిశీలించారు. ఆయన మండల విద్యాశాఖ అధికారి సి.హెచ్ రవీంద్రబాబు, టీఎంఎఫ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, సిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.





# ఉప తెగలను తొలగించిన వారిపై వారం రోజులో చర్యలు తీసుకుంటాం : పీఓ

- పిఓ ఇచ్చిన హామీ అమలు చేయకపోతే ఆందోళన
- ఐ.టి.డి.ఏ ముట్టడి కి పిలునిస్తాం.
- ప్రభుత్వ వెబ్ సైట్ జగనన్న తోడు లో ఆదివాసీ ఉప తెగలను తొలగించిన దుండగులపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
- గిరిజన ప్రజాప్రతినిధులు చేతకానితనం తోనే గౌడు తెగ తొలగింపు.
- మరో ఆదివాసీ తెగను అగౌరపరిచేలా తొలగిస్తే ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడి కి పిలుపిస్తాం.
- ప్రభుత్వ చర్యపై గవర్నర్ కు పిర్యాదు చేస్తాం.
- గిరిజన సంఘం, ఉద్యోగుల సంఘం నేతలు చలో ఐ. టి.డి.ఏ లో ప్రకటన.



పాడేరు : విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ ఉప తెగలను తొలగింపు అపకపోతే గిరిజన ఎమ్మెల్యేల ఇల్లు ను ముట్టడిస్తామని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స హెచ్చరించారు.శుక్రవారం నిర్వహించిన చలో ఐ. టి.డి.ఏ కు భారీగా గిరిజనూలు తరలివచ్చారు.జూనియర్ కాలేజ్ మైదానం నుండి పాడేరు పుర వీధి లో ర్యాలీ చేస్తూ ఐ. టి డి.ఏ కు చేరుకున్నారు. అనంతరం జరిగిన సభలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ ఎస్టీ వాల్మీకి,భగత,గౌడు ఉప తెగను ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ప్రత్యేక ప్రాంతంగా 5 వ షెడ్యూల్డ్ ఏరియా గుర్తింపు హోదా ను భారత రాజ్యాంగం కల్పించిం దాని,షెడ్యూల్డ్ ఏరియాలో జీవిస్తున్న ప్రజల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయం, ఆచార వ్యవహారాలను గౌరవించి భారత దేశ పార్లమెంట్ ఆమోదంతోనే ఆదివాసీ ఉప తెగలు ప్రత్యేక రక్షణ పొందుతున్నారాని అన్నారు.

ఉప తెగలను తొలగించిన వారిపై వారం రోజులుగా చర్యలు తీసుకుంటామని పిఓ ఇచ్చిన హామిపై ఆందోళన విరమణ చేశామని, హామీ అమలు చేయకపోతే ఐ. టి.డి.ఏ ముట్టడిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ పునరుద్ధరణ కు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల ప్రమోషన్, బదిలీలు చేస్తే మన్యం స్తంమిపజేస్తామని ప్రకటించారు.అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బొండ తౌడన్న మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలలో రాయితీ, నిధుల్లో వాటాకు ఆదివాసీలు అర్హవులని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసీ తెగల పట్ల ప్రభుత్వ పాలన లో జవాబుదారీతనం లేక పోవడంతో గతంలో ఆదివాసీ వాల్మీకి తెగను నవసకంలో, చైల్డ్ ఇన్ఫో లో 2 నెలల నుంచి తొలగించి తీవ్ర మానసిక వేదన కు గురిచేశారని,జగనన్న తోడు లో భగత,గౌడు తెగలను తొలగించి అగౌరపరిచేలా ప్రభుత్వం వ్యహరించడం దారుణంగా ఉందని మండిపడ్డారు.ప్రభుత్వ యంత్రాంగంలో వ్యక్తిగత పొరపాటున జరిగిందా , ప్రభుత్వ ఆదేశాలతోనే ఉప తెగలు తొలగింపు జరిగిందా లేదా సాంకేతిక పరిజ్ఞానం లేని వారే తొలగించిన ఇప్పటి వరకు ఎటువంటి విచారణకు ప్రభుత్వం అదేశించలేదని అన్నారు.బాద్యులు పై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తమ తో పాటు ప్రభుత్వ ఉన్నత అధికారులకు, పోలీసులకు పిర్యాదు చేసిన నేటికి కేసు నమోదు చేయడం లేదని ఆరోపించారు.ఆదివాసీ ఉప తెగల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ వెబ్ సైట్ లో సరిచేయడం మానేసి నిర్లక్ష్యంగా వ్యహరించడం తో ఎస్టీ గౌడు తెగను కూడ జగనన్న తోడు తొలగించారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏ ఉప తెగను అగౌరపరిచేలా వ్యహరించకుండా ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తుందని భరోసా ఇవ్వాలని అన్నారు. జగనన్న తోడు లో తొలగించిన దుండగులను అరెస్టు చేయాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలో సి.ఆర్.టి, బాష వాలంటర్ లను పునరుద్ధరణ చేయాలని, కొండ కుమ్మర్లు ను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేశారు.





**ధర్నాలో పిఓ హామీ** : ధర్నాలో పిఓ హామీ ఇస్తూ గిరిజన ఉప తెగలను తొలగించిన నిందితులపై విచారణ జరిపి వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని, జగనన్న శాశ్వత గృహ హక్కు పథకం కేవలం గిరిజనులకె వర్తింపజేస్తామని,సి.ఆర్.టి, గిరిజన భాష వాలంటర్ రెన్యువల్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించమని,ఆర్థిక శాఖ లో పెండింగ్ ఉందని, కొండ కుమ్మర్లు ను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం లేవనెత్తిన రిమార్కు పై వివరణ ఐ. టి.డి.ఏ నుండి ఇచ్చామని,గిరిజనేతరుల అక్రమ నిర్మాణ పై ఎల్.టి.ఆర్ కేసు నమోదు చేస్తున్నామని పిఓ రోణంకి గోపాలకృష్ణ హామీ ఇచ్చారు. ధర్నా లో పాల్గొన్న గిరిజన ఉద్యోగులను వేధిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని, ధర్నా వద్ద ఐ. టి.డి.ఏ సిబ్బంది వీడియో, ఫొటోలు తీశారని గిరిజన ఉద్యోగుల పై ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తే ప్రభుత్వం పై మరో ఉద్యమం చేస్తామని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోరబు సత్యనారాయణ అన్నారు.ధర్నా లో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరబు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కటరీ శోభన్ కుమార్, కోశాధికారి దేవురి శేఖర్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కీల్లో సురేంద్ర,జిల్లా అధ్యక్షుడు పాలికి లక్కు,మండల కార్యదర్శి సోమిలీ చిట్టిబాబు, జిఓ నెంబర్ 3 సాధన కమిటీ నాయకులు పల్లుల ప్రసాద్,కొండబాబు, కొర్ర సత్యరావు, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కె.కాంతారావు, సీపీఎం జడ్పీటీసీ దీసారి గంగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.శాంతికుమారి,వైసీపీ నేత ఎస్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



**నాగవంశం కార్పోరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ. నాగ వంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ లు ఎండీ చంద్రశేఖర్ రాజు సంబంధిత అధికారులతో విజయ వాడ గొల్ల పూడి బీసీ సంక్షేమ భవనం లో నాగ వంశం కార్పోరేషన్ చైర్ పర్సన్ ఆఫీస్ లో అఫిషియల్ గా మొదటి మీటింగ్ ఏర్పరచడం జరిగింది. దీంట్లో కొన్ని విషయాలని చర్చించి తీర్మానం ఆమోదం చేయడం జరిగింది.**

## దాడులు మీరే చేస్తారు దీక్షలు మీరే చేస్తారా

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విమర్శ

భీమునిపట్నం : రాష్ట్రంలో అనాగరిక పాలనకు నిదర్శనం వైసిపి ప్రభుత్వ పాలన అని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై సిగ్గు, లేకుండా దాడులు చేసి, కార్యాలయంలో ఫర్ని చర్ ద్వంశం చేసి, సిబ్బందిని గాయ పరచడమే కాకుండా తిరిగి ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారని అన్నారు. అప్రజాస్వామిక పాలన చేస్తూ, రాజ్యాంగ నిపుణులు, మేధా వులు తలదించుకునేలా వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు దీక్షలు పేరిటా కొత్త నాటకం ఆడుతున్నారని గంటా నూకరాజు అన్నారు. మంగళవారం టిడిపీ కార్యాల యాలపై వైసీపీ అల్లరిమూకలతో ప్లాన్ ప్రకారం దాడులు చేయించి అదేరోజు రాత్రి ప్రతిపక్ష నాయకు లను అరెస్ట్ చేయించారని అన్నారు. ఎవరు దాడులు చేసారు ఎవరిని అరెస్టులు చేస్తున్నారని అడిగారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటయిన తరువాత ఎన్నడూ జరగని రీతిలో ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలపై దాడులు చేయించారని ఈ సంఘటనతో సభ్య సమాజం సిగ్గు పడిందని అన్నారు. అప్రజాస్వామికమైన పనులు మీరే చేయిస్తారు, అరెస్టులు మీరే చేయిస్తారు, దీక్షలు మీరే చేస్తారా అని అడిగారు. ఐదు కోట్ల ఆంధ్రులు మీరాడే నాటకాలు అన్నీ గమని స్తున్నారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గంటా నూకరాజు అన్నారు.

## టాటా మోటార్స్ తన వార్షిక కస్టమర్-ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్, గ్రాహక్ సంవాద్ ప్రారంభం

విశాఖపట్నం : భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య వాహనాల తయారీ సంస్థ టాటా మోటార్స్ 1954లో టాటా మోటార్స్ జంషెడ్పూర్ ప్లాంట్ నుండి మొదటి ట్రక్ బయటకు వచ్చిన రోజు జ్ఞాపకార్థం అక్టోబర్ 23ను 'నేషనల్ కస్టమర్ కేర్ డే'గా జరుపుకుంటుంది. కంపెనీ తన వార్షిక కస్టమర్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ గ్రాహక్ సంవాద్ను ఈనెల 20 నుండి 28వ తేదీ వరకు జరుపుకుంటుంది. సంస్థ యొక్క వినూత్న సేవ, ఉత్పత్తి సమర్పణల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. టాటా మోటార్స్ నుండి ఎగ్జిక్యూటివ్లు కస్టమర్లతో ఇంటరాక్ట్ అవుతారు. వారి అంచనాలు, కీలక పెయిన్ పాయింట్లు, సలహాలను అర్థం చేసుకోవడానికి, సేవలను మరింత క్రమబద్ధీకరించడానికి, ఇబ్బంది లేని డ్రైవింగ్ అనుభవం కోసం దాని ప్రొడక్ట్ ఆఫర్లను మెరుగుపరుస్తామని టాటా మోటార్స్, కమర్షియల్ వెహికల్ బిజినెస్ యూనిట్, కస్టమర్ కేర్ గ్లోబల్ హెడ్ ఆర్. రామకృష్ణన్ తెలిపారు.

## పెదనాయుడుపాలెం గ్రామంలో ఘనంగా సామూహిక కుంకుమ పూజలు



సబ్బవరం: మేజర్ పంచాయతీ లో భాగమైన పెదనాయుడుపాలెం గ్రామంలో సామూహిక కుంకుమ పూజలు కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి దేవి నవరాత్రుల సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు శ్రీను పంతులు గారు 200 మహిళల చే కుంకుమ పూజలు జరిపించారు రామాలయం ఎదురుగా విజయదశమి రోజున దుర్గాదేవి నినెలకొల్పారు ఆరోజు నుంచి నేటి వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా శ్రీను పంతులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే ఆ దేవితల్లి దయ వలన సిరిసంపదలు పాడిపంటలు సిద్ధిస్తాయని అన్నారు ప్రత్యేకంగా అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తే స్త్రీ లకు సౌభాగ్యం ఆయురారోగ్యాలు కలుగుతాయని అన్నారు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ కమిటీ వారు ఆధ్వర్యంలోచుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్న సంతర్పణ భక్తులకు అసౌకర్యము కలగకుండా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు సబ్బవరపు సత్యనారాయణ( బుజ్జి), గొర్లి శ్రీను,సబ్బవరపు నాగభూషణం, సబ్బవరపు సత్యనారాయణ లాయర్,అత్యధికంగా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ పై తెదేపా నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనెక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలి



ములగాడ : ముఖ్యమంత్రి జగన్ పై తెదేపా నేతలు చేసిన అనుచితవ్యాఖ్యలు వెనెక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీహరిపురం వైకాపా క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన 48గం జనాగ్రహ దీక్ష లో వైకాపా నేతలు పాల్గొని తెదేపా నేతలు చంద్రబాబు,పట్టాభి ల తీరును ఎండగట్టారు. ముఖ్యమంత్రి జగన్ పై తెదేపా నేతలు పట్టాభి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు పీవీ సురేష్, గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, వైఎస్ఆర్సీపీ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బద్రీనాథ్ దాడి, సత్యనారాయణ, అనంత, తోనంగి రమణి, భూస అప్పల రెడ్డి, పూడి మల్లేష్, వై. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 నుంచి ఐదు రోజులపాటు సురభి నాటకాలు ప్రదర్శనకు ఏర్పాట్లు




విశాఖపట్నం : నాటకరంగం లో ప్రముఖమైన సురభి నాటకాలను విశాఖ ప్రజలకు ఈ నెల 27 నుంచి ఐదు రోజులపాటు ప్రదర్శనకు ఏర్పాట్లు చేసినట్లు రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బాదంగీర్ సాయి ప్రకటించారు.శుక్రవారం విశాఖ విజేఫ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ కరోనా కారణంగా ప్రజలకు దూరమైన నాటకరంగం ఇప్పుడు తిరిగి నాటకాలాటతో ప్రజలను అలరిస్తుందన్నారు.విశాఖలో రంగసాయి నాటక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రంగసాయి నాటక గ్రంథాలయానికి ఫండ్ రైజింగ్ ప్రోగ్రాంగా నాటక ప్రదర్శనలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు.136 సంవత్సరాల చరిత్ర కలిగిన స్టేషన్ ఘనపూర్ కు చెందిన సురభి వారి శ్రీ సాయి సంతోషి నాట్యమండలి వారిచే ఈ నెల 27 నుంచి 31 వరకు శ్రీకృష్ణ లీలలు,బాలనాగమ్మ,శ్రీ సమ్మక్క-సారక్క,జై పాతాళభైరవి,మాయాబజార్ వంటి నాటకాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించే ఈ నాటకాలు ప్రతిరోజూ సాయంత్రం ఆరున్నరకు ప్రారంభమవుతాయని,దాదాపు 40 మంది కళాకారులు తమ నటనతో ప్రేక్షకులను అలరిస్తారని తెలిపారు.డోనర్ పాసులు రోజుకు 100 ,200 ,400 రుపాయలు గా,ఐదురోజులు 500 ,1000,2000 రూపాయలుగా ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్,కళాకారుడు నాగబోయిన నాగేశ్వర రావు మాట్లాడుతూ సినిమాలకు ధీటుగా సురభి నాటక ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకుంటాయని,అద్భుతమైన సెట్టింగులు ప్రేక్షకులను అలరిస్తాయని తెలిపారు.విశాఖ నాటక అభిమానులు ఈ నాటకాలను ఆదరించి ప్రోత్సహించాలని తద్వారా నాటక గ్రంథాలయానికి,సురభి కళాకారులకు ఆర్థికంగా మేలు చేసిన వారవుతారన్నారు.డోనర్ పాసులు కళాభారతి కాంటీన్,సాయి బాదంగీర్ సెంటర్,రంగసాయి నాటక గ్రంధాలయం,విశాఖ ఫిలిం ఇన్స్టిట్యూట్ అండ్ స్టూడియో లలో లభిస్తాయని తెలిపారు.మరిన్ని వివరాలకు 9440458458 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. శ్రీ సాయి సంతోషి నాట్యమండలి ప్రతినిధి సంతోష్ మాట్లాడుతూ విశాఖలో తమకు మంచి ఆదరణ లభిస్తోందని, నాటక ప్రియులను అన్నివిధాలా అలరిస్తామని తెలిపారు.కరోనా సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని తమకు అన్నివిధాలా సహకరిస్తున్న బాదంగీర్ సాయి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో కళాకారులు సముద్రం వెంకటేష్,జమ్మ చినబాబు మరియు విశాఖపట్నం మా అధ్యక్షుడు కిషోర్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ జన్మకి మళ్లీ బాబు కి రాజయోగం లేదు

**- ప్రపంచంలో అత్యంత తెలివి తక్కువ వ్యక్తి లోకేష్**

**- మంత్రి అవంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన జనాగ్రహ దీక్షకు విజయసాయిరెడ్డి సంఘీభావం**



తగరపువలస : భీమిలి నియోజకవర్గంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు రెండో రోజు చేపట్టిన జనాగ్రహ దీక్షకు ఎంపీ విజయసాయిరెడ్డి, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఇక తనకు రాజయోగం లేదని తెలిసి చంద్రబాబుకు మతి భ్రమించి సీఎం వైఎస్ జగన్ పై దూషణలు చేయిస్తున్నాడని అన్నారు. లోకేష్ ట్వీట్లు, పట్టాభి వంటి వారి నుంచి వస్తున్న అసభ్యకర వాఖ్యలు ఇందులో భాగమేనని అన్నారు. లోకేష్ తీరుపై స్పందిస్తూ.. ప్రపంచంలో అతి తెలివి తక్కువ వాడు లోకేష్ మాత్రమేనని అన్నారు. బుర్ర పెరగకపోగా లోకేష్ కు అన్ని చెడ్డ అలవాట్లు ఉన్నాయని అన్నారు. బరువు తగ్గించుకోమంటే బుర్ర కూడా తగ్గించుకున్న వ్యక్తి లోకేష్ అని డైటింగ్ తర్వాత ఉన్నదంతా పోయిందని ఎంపీ ఎద్దేవా చేశారు. బరువు తగ్గుతాడాని లోకేష్ కు ఇంట్లో తిండిపెట్టడం మానేయడంతో.. ఆ ఆకలి వల్ల వచ్చే కోపంను ప్రభుత్వంపైన, ప్రజాలపైన చూపిస్తున్నాడని అన్నారు. చంద్రబాబు తీరును



విమర్శిస్తూ.. చంద్రబాబు ఒక పొలిటికల్ టూరిస్ట్ అని అన్నారు. కరకట్ట మీద లాక్కున్న ఇల్లు తప్ప ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా ఇల్లు కూడా లేని నేత చంద్రబాబు అని విమర్శించారు. గంజాయిపై మాట్లాడుతున్న చంద్రబాబు ముందు వాళ్ళ నాయకులు ఏం చేశారో తెలుసుకోవలని అన్నారు.టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ గంజాయి, గుట్కా, లిక్కర్ వ్యాపారాలు చేసి ఎదిగారని అన్నారు. విమర్శలు సహేతుకంగా లాజిక్ ఉండాలి కానీ వ్యక్తిగతంగా కాదని అన్నారు. టీడీపీ నాయకులు వ్యవహారశైలి చంద్రబాబు వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని మండిపడ్డారు. 14 ఏళు ళ్ళ సీఎంగా చేసి ప్రజలను దోచుకున్న వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. వైఎస్ జగన్ ప్రజల అభిమానం గెలిచి సీఎం అయ్యారని.. చంద్రబాబుకు ప్రజల మనసును తెలుసుకుని పాలించే యోగ్యతలు లేవని అన్నారు. అందుకే ప్రతి ఎన్నికల్లో కూడా ప్రజలు ఆయన్ను తిరస్కరించారని అన్నారు. మంత్రి ముత్తంశెట్టి మాట్లాడుతూ. సీఎం జగన్ పై చంద్రబాబు చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. లిగంజాయి, డ్రగ్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై చంద్రబాబు చేస్తున్న విమర్శలు నిరూపిస్తే తక్షణం తన మంత్రి పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పు కుంటానని చంద్రబాబుకి మంత్రి ముత్తంశెట్టి ఓపెన్ ఛాలెంజ్ చేశారు. నిరూపించలేకపోతే చంద్రబాబు రాజకీయాలు వదిలేస్తారా..!!? అని ప్రశ్నించారు.లి సంక్షేమ పథకాలు అందాయో లేదో మీ ఎమ్మెల్యేలను అడిగితే తెలుస్తుందని.. ప్రజల కులం, మతం, ప్రాంతీయ బేధాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. చంద్రబాబుకు హత్యా రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. నెత్తి మీద పావలా పెట్టినా పనికిరాని పట్టాభితో సీఎం జగన్, ఆయన కుటుంబసభ్యులని దూషించేలా చంద్రబాబు ప్రోత్సహించారని మండిపడ్డారు. చంద్రబాబు కుట్ర, కుతంత్రాలు ప్రజలు గమనిస్తున్నారని.. ఆయన జనాగ్రహం ఎదుర్కోక తప్పదని అన్నారు. ప్రజల్లో టీడీపీకి ఆదరణ పోతోందన్న ఆందోళనతో పక్కా ప్రణాళికతో రాష్ట్రంలో అశాంతి, అలజడి సృష్టించారని అన్నారు.

చంద్రబాబు ఇదే తీరుతో ఉంటే వచ్చే ఎన్నికల్లో మూడు సీట్లు కూడా దక్కవని అన్నారు. సీఎం జగన్ పై చేసిన దూషణలకు చంద్రబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. కుల, మత, ప్రాంతీయ బేదధాల్లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చూసి ఓర్వలేక చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలకు తెర లేపారని అన్నారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకీ పడిపోవడం.. నాయకులు చేజారిపోవడం తట్టుకోలేక ఉనికి కోసమే రాష్ట్రంలో అశాంతికి కారణమయ్యారని అన్నారు. చంద్రబాబువి వెన్నుపోటు రాజకీయాలు అయితే.. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజాభిమానంతో సీఎం అయ్యారని అన్నారు. సీఎం జగన్ పై మాటలు జారితే ఊరుకోవడానికి సిద్ధంగా లేమని అన్నారు. సీఎం జగన్ పై పట్టాభి వ్యాఖ్యలకు చంద్రబాబు, టీడీపీ పార్టీ కారణమని.. వారి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. సీఎం జగన్ కు చంద్రబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ..లి ప్రజల అభిమానం గెలుచుకున్న సీఎం జగన్ ను విమర్శించే హక్కు చంద్రబాబుకు లేదన్నారు. జగన్ ను విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..లి సీఎం జగన్ ను దూషించిన వ్యక్తులను చంద్రబాబు మందలించకుండా తిరిగి వైసీపీ ప్రభుత్వంపైనే విమర్శలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. సీఎం పదవి చంద్రబాబుకే సొంతమా..? మరెవరూ చేయలేరా..? అని ప్రశ్నించారు. సీఎం పదవి చంద్రబాబు సొంతం కాదని అన్నారు. ఈకార్యక్రమాల్లో వీఎంఆర్డీఏ చైర్ పర్సన్, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ అక్కరమాని విజయనిర్మల, జేవీఎంసీ చీఫ్ విప్, ఆరో వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్లా సుజాత, నగర వైసీపీ అధ్యక్షుడు వంశీ కృష్ణ, స్థానిక కార్పొరేటర్లు, భీమిలీ నియోజకవర్గ వైసీపీ నాయకులు, స్థానిక కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్పందనలో అందిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలి

## ఎంపీపీ గొర్లి సూరిబాబు



అనకాపల్లి : గ్రామ సచివాలయాలలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో అందుతున్న ఫిర్యాదుల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేయాలని ఎంపీపీ గొర్ల సూరి బాబు పేర్కొన్నారు. ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ, సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజు సచివాలయాల్లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించాలని సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు సచివాలయాల్లో అందుతున్న ఫిర్యాదులు వాటి పరిష్కారాల వివరాలు ఎప్పటికప్పుడు నోటీస్ బోర్డ్ లో పెట్టాలన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే పరిష్కరించి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అనకాపల్లి మండలంలో ఆసరా పథకంలో భాగంగా 1800 గ్రూపులకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సాంకేతిక సమస్యలతో పథకం అందకుంటే సమస్యను పరిష్కరించి లబ్ధి చేకూర్చాలని సూచించారు. వచ్చే వారంలో స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ మండ లంలో గల సచివాలయాలను సందర్శించి సచివాలయాల్లో అందుతున్న 525 సేవలపై పర్యవేక్షించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం సత్య శ్రీనివాసరావు, ఈ ఓపిఆర్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉంజల్ సేవ



అనకాపల్లి : శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల 161 ఉంజల్ సేవకార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేద విదులైన పండితులచే నిర్వహించ టబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న. కొణతాల ఈశ్వరరావు, పుష్ప లత దంపతులు, జశ్వంత్ వేదాంత్, కుటుంబ సభ్యులు నిర్వహించబడింది. ఈ కార్య క్రమమునకు ముఖ్య అతిథులు శ్రీ గౌరీ పరమేశ్వరి అమృతవర్షిని శ్రీమతి పెతకంశెట్టి సుజాత చే నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి శ్రీ అయ్యప్ప భక్త బృందం పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రవణాజీ, కోశాధికారి కర్రిశివ సూర్యనారాయణ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించడం జరిగింది

# ఆరోగ్యవంతమైన సమాజం..జగనన్న లక్ష్యం

## పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు



పరవాడ : అరోగ్యవంతమైన సమాజమే సిఎం జగనన్న ముఖ్యలక్ష్యమనీ పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు అన్నారు.శుక్రవారం అయనపరవాడ గ్రామంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం- క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో 1,2 వార్డు ల లో వాలంటీర్ ల ను, పంచాయతీ కార్యదర్శి లు ను,వార్డు మెంబెర్ లు ను వెంట తీసుకొని ప్రజల చేత స్వచ్ఛ సంకల్పం ప్రతిజ్ఞ చేయించి, తడి చెత్త - పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కలి పించి, ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించేందుకు జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎవరికి వారే బాధ్యతగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వీటి ద్వారా ప్రతి వార్డు ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో... పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, 1 వ వార్డు మెంబెర్ పైల వెంకటరావు, 2 వ వార్డు మెంబెర్ వర్రీ లక్ష్మీ , తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్ల కోవిడ్ వాక్సిన్ సంబరాలు



మధురవాడ : కరోనా బారిన పడి ప్రాణాలు ప్రాణాలు కోలుపోతున్న తరుణంలో వాక్సినేషన్ ను ప్రజలందరికి అందుబాటులోకి తీసుకొచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పలువురు ప్రశంచించారు, అయన సంకల్పంతో దేశవ్యాప్తంగా 100 కోట్లు డోసుల వ్యాక్సినేషన్ పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి మోడీ ధన్యవాదాలు తెలియచేస్తూ యావత్ భారతావని థాంక్యూ మోడీజీ అని మీడియాల, సోషల్ మీడియాలో తెలియపరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం మహా విశాఖ 7 వ వార్డ్ పరిధి మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను వైద్య సిబ్బందిని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ మధురవాడ ప్రాంతంలో పీహెచ్సీ పరిధిలో 90 శాతానికి పైగా వ్యాక్సినేషన్ పూర్తిచేశామని దాదాపు లక్ష 30 వేల మంది కి వ్యాక్సినేషన్ వేశామని ఈ సందర్భంగా చెబుతూ ప్రధానమంత్రి మోదీ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కె ఎన్ పి చక్రవర్తి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ దిలీప్ వర్మ, మధురవాడ మండల అధ్యక్షులు ఏ సురేంద్ర కుమార్, ప్రసాద్ గండికోట పవన్ తదితరులు పాల్గొన్నారు.



# కేర్ హాస్పిటల్ లో 'డయాలిసిస్ కేర్ క్లినిక్' ప్రారంభం

విశాఖపట్నం : కేర్ హాస్పిటల్, రాంనగర్ లో శనివారం 'డయాలిసిస్ కేర్ క్లినిక్' ప్రారంభించినారు. ఈ క్లినిక్ లో డయాలిసిస్ రోగులు కొరకు అవుట్ పేషెంట్ సేవలు తో పాటు వారు పాటించవలసిన జాగ్రత్తలు, నియమాలు, పోషకాహార పద్ధతులు, వాక్సినేషన్ మరియు ఫీజియోథెరఫీ మొదలైన విషయాలుపై అవగాహన కల్పిస్తారు. ఈ క్లినిక్ రోజూ ఉదయం 11గంటలు నుండి మధ్యాహ్నం 3 గంటలు వరకు అందుబాటులో ఉంటుంది. ఈరోజు ఈ క్లినిక్ ని సీనియర్ కన్సల్టెంట్స్ మరియు డయాలిసిస్ లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది సమక్షంలో ప్రారంభిచారు. ఈ క్లినిక్ ని ప్రతిరోజు డా హరిణి నిర్వహిస్తారు. ప్రముఖ నెఫ్రోలోజిస్ట్ డా వేణుగోపాల్ అద్వర్యం లో ఇది పని చేస్తుంది.

# 31 నుంచి అనంత పద్మనాభుని పవిత్రోత్సవాలు

## ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు

విశాఖపట్నం : ఇక్కడి అనంత పద్మనాభుని ఆలయంలో ఈ నెల 31 నుంచి పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కుంతీమాధవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల నిర్వహణపై ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏటా మాదిరిగానే భక్తుల సహాయ సహకారాలతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. అన్ని రకాల దోష పరిహారం కోసం నిర్వహించే ఈ ఉత్సవాలకు అవసరమైన పట్టు పవిత్రాలను శ్రీరంగం నుంచి తీసుకువచ్చామన్నారు. ఈ నెల 31న వేదపండితుల ఆధ్వర్యంలో అంకురార్పణతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు నవంబరు మూడున నిర్వహించే శాంతి కళ్యాణంతో ముగుస్తాయన్నారు.

ఈ ఉత్సవాలు విజయవంతమయ్యేందుకు దాతలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణాపురానికి చెందిన ఎస్.అచ్చింనాయుడు స్వామివారి స్థపనానికి రూ.పది వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కె.ఎర్నాయుడు, బి.సన్యాసినాయుడు, అప్పారావు, అప్పల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు స్వార్ధపరుడు.. లోకేష్ వ్యసనపరుడు




రాష్ట్రంలో అశాంతి సృష్టించి అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకోవాలని చంద్రబాబు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. జరిగిన అన్ని ఎన్నికలలోనూ ఓడిపోవడంతో చేసేదేమీలేక నీచరాజకీయాలకు తెగబడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో తనను ఎవ్వరూ నమ్మరని గ్రహించిన చంద్రబాబు ఢిల్లీవెళ్లి తన ప్రయత్నాలు కొనసాగించాలని యోచిస్తున్నారని, ఢిల్లీలోని ఏ ఒక్క రాజకీయ పార్టీ చంద్రబాబును నమ్మరని ఆయన నిజస్వరూపం దేశ రాజధానిలో అందరికి సుపరిచితమేనని అన్నారు. గతంలో తన స్వార్ధంకోసం ఎన్ డి ఏ తో జతకట్టి అదే స్వార్ధంతో ఆ కూటమినుండి బయటకు వచ్చేసారని అన్నారు. కేంద్ర హోం మంత్రి గతంలో తిరుపతి వచ్చినప్పుడు అతనిపై రాళ్ళు రువ్వించిన ఘణత చంద్రబాబు నాయుడిదని గుర్తు చేసారు. ప్రధాని మోది చంద్రబాబు నాయుడిని ఎట్టి పరిస్థితిలోనూ నమ్మే ప్రసక్తే లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ వెంటిలేటర్ పై ఉన్న పార్టీ అని, రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన ఆ పార్టీని, తన కుమారుడి రాజకీయ భవిష్యత్ కోసం చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని నిజమైన నాయకుడికి ఉండాల్సిన లక్షణం ఏ ఒక్కటీ చంద్రబాబుకి గానీ, తన కుమారుడు లోకేష్ కి గానీ లేదని అన్నారు. నమ్మిన వారికి వెన్నుపోటు పొడవటంతో చంద్రబాబు సిద్ధహస్తుడని అన్నారు. కేవలం కుట్ర, కుతంత్రం ,నమ్మకద్రోహం వంటి లక్షనాలతోనే 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగారని, అదికారంలేదన్న అసహనంతో రాష్ట్రంలో అశాంతి సృష్టిస్తున్నారని అన్నారు. ఇటువంటి రాజకీయాలతో భవిష్యత్




ఉండదని ప్రజలు ఎదురుతిరుగుతారని అన్నారు. స్థాయిని మరిచి చంద్రబాబు రాష్ట్రంలో రాజకీయాలు చేస్తున్నారని, చివరికి తన కుమారుడిని కూడా సన్మార్గంలో పెట్టలేకపోయారని అన్నారు. సుదీర్ఘ అనుభవం కల్గిన నేతగా తన కుమారుడికి సన్మార్గంలో పెట్టి మంచి నాయకుడిగా తీర్చిదిద్దాల్సిందిపోయి, తప్పుడు మార్గాన్ని చూపిస్తున్నారని అన్నారు. లోకేష్ ఇటీవల చేసిన ట్వీట్ లలో అసబ్య పదజాలాన్ని వాడుతున్నాడని అన్నారు. లోకేష్ మంత్రిగా నిరూపింపుకోలేకపోయాడని, ఎమ్మెల్యేగా కూడా గెలవలేకపోయాడని, అతనో వ్యసనపరుడని అన్నారు.

నిత్యం ప్రజలలో ఉండి వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే కనీసం ప్రతిపక్షంగానైనా ఉంటారని హైదరాబాద్ లో ఉంటూ ఆంధ్రప్రదేశ్ లో ప్రవాసాంధ్ర రాజకీయాలు చేస్తే ఆపార్టీకి, నాయకులకు మనుగడ ఉండదని అన్నారు. ఇప్పటికే వెంటిలేటర్ పై ఉన్న తెలుగుదేశం పార్టీ త్వరలో సహజమరణం పొందుతుందని అన్నారు. ఉత్తరాంధ్రలో మత్తుమందులకు, డ్రగ్స్ కు తెలగుదేశం పెట్టింది పేరని ఈ పార్టీ నాయకులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, వెలగపూడి రామక్రిష్ణ, అప్పట్లో విశాఖ రూరల్ ఎస్ పిగా పనిచేసిన కొయ్యా ప్రవీణ్ తో కలిసి డ్రగ్



మాఫియా నడిపారని గుర్తు చేసారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలతో ప్రజలను నమ్మించలేరని అన్నారు. చంద్రబాబు తన అనుభవంతో కొన్ని వ్యవస్థలను మేనేజ్ చేసి రాజకీయంగా లబ్దిపొందేందుకు ప్రయత్నించారని, కుట్రపూరిత రాజకీయాలకు కాలం చెల్లిందని అన్నారు. విశాఖకు రాజధాని రాకుండ అడ్డుకుంటున్నరని మండిపడ్డారు. తూర్పు నియోజక వర్గ పరిధిలోని ఇసుకతోటలో విఎంఆర్ డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆద్వర్యంలో గత రెండు రోజులుగా చేపడుతున్న జనాగ్రహ దీక్షలో పాల్గొని అక్కడి వారిని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం దక్షిణ నియోజక వర్గ పరిధిలోని జివిఎంసి ఎదురుగా కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న జనాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆద్వర్యంలో ఏవిఎన్ కాలేజీ వద్ద నిర్వహిస్తున్న శిభిరంలో పాల్గొన్నారు. పడమట నియోజక వర్గం పరిధిలోని కరాస వద్ద ఎన్ ఏ డి ఫ్లై ఓవర్ సర్కిల్ సమీపంలో జివిఎంసి డిప్యూటి మేయర్ జియ్యాని శ్రీదర్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శిభిరంలో పాల్గొన్నారు. అనంతరం నెడ్ కాప్ చైర్మేన్, ఉత్తన నియోజక వర్గం ఇన్చారి కేకే రాజు ఆద్వర్యంలో గురుద్వారా వద్ద నిర్వహించిన శిభిరంలో చివరిగా పల్గొన్నారు. కార్యక్రమంలో నగరపార్టీ అధ్యక్షుడు వంశీక్రిష్ణ యాదర్, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మెన్ సీతంరాజు సుధాకర్, వరుదు కళ్యాణి, వైకాపా నాయకులు, కార్పోరేటర్లు, అబిమానులు పాల్గొన్నారు.

# స్వార్థ రాజకీయాలకు మరో పేరే చంద్రబాబు



కొనసాగుతుంది. ఈ దీక్షకు మద్దతుగా రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి గారు వచ్చి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్ష టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు, జరిగిన శాసనసభ , పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక ఎన్నికల్లో టీడీపీ అన్ని విధాలా ఓటమి చెందటంతో ఇంక పార్టీ బతికే పరిస్థితి లేదని తెలుసుకున్న చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలన శాంతియుత పాలన అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని దూషించడం, దుర్భాషలాడటం ద్వారా చాలా రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘుతం కలిగించాలని చూస్తున్నారని అన్నారు. స్వార్థ రాజకీయాలకు మరో పేరు చంద్రబాబు నాయుడిని అన్నారు, టిడిపి అనేది ఓటమి చెంది వెంటిలేటర్ ఉన్న పార్టీ అని, తన ఉనికిని కాపాడుకోవడం కోసం రాష్ట్రంలో అలజడి సృష్టించి , ఒక అరాచకమైన వాతావరణాన్ని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఆరు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించి రామరాజ్యాన్ని తలిపించారని, అలాగే ఆయన స్పూర్తితో ఆయన కుమారుడు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఈరోజు సంక్షేమ పథకాలు అందరికీ అందించి ప్రజాభిమానం చురాగొంటూవుంటే చూసి ఓర్వలేక ఆయనపై తెలుగుదేశం పార్టీలో కిరాయి తీసుకుని పనిచేసే ఈ పట్టాభి అనే దుర్మార్గుడు గౌరవ ముఖ్యమంత్రి గారి పైన అనేక రకాల దూషణలు చేయడం దుర్మార్గమని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు,మరియు పలు కార్పొరేషన్ చైర్మన్ లు కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు హాజరయ్యారు.

# కె కె రాజుకి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యబృందం

## షుగర్ శాతం తక్కువగా ఉందని నిర్ధారణ



గురుద్వార్ : ఉత్తర నియోజకవర్గం గురుద్వారా జంక్షన్ లో జనాగ్రహ దీక్ష చేస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు కు ఆరోగ్యం నీరసించటంతో డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయనకు చక్కెర శాతం బాగా తక్కువగా ఉందని నిర్ధారించారు. వెంటనే ఆహారం తీసుకోవాలని డాక్టర్లు సూచించారు.

# దీర్ఘకాలిక ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## - ప్రజా దర్బార్ నిర్వహించిన ఎంపీ విజయసాయిరెడ్డి



సీతమ్మధార : ప్రజా సమస్యలు పరిష్కారమే జగనన్న లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పనిచేస్తున్నారు. శుక్రవారం రాజ్యసభ సభ్యులు తన కార్యలయంలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్)నిర్వహించారు..ఈ దర్బార్ కు వివిద సమస్యలతో ఆయన కార్యలయానికి రావడంతో సందడి నెలకొంది .కొద్దిరోజులు విరామం తర్వాత ప్రారంభమైన విజయసాయిరెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమానికి వినతి పత్రాలు అధిక సంఖ్యలో అందుకున్నారు .ఈ వారంలో

విశాఖ నగరంలో విజయసాయిరెడ్డి అందుబాటులో లేకపోవడం వల్ల సోమవారం నుండి గురువారం వరకు ప్రజా దర్బార్ నిర్వహించలేదు.ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం నుండి మరల ప్రజాదర్బార్ ప్రారంభించారు. ఎంతో కాలంగా పరిష్కారం కానీ తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ బాధితులు ఉదయం నుండి సీతమ్మదార క్యాంపు కార్యాలయంలో బారులు తీరారు. సచివాలయం ఉద్యోగుల, హోం గార్డుల, కాంట్రాక్టు ఉద్యోగుల, మత్స్యకారుల, వైసీపీ శ్రేణుల సమస్యలతో పాటు భూకబ్జాలు, అనారోగ్య బాధితుల సమస్యలను ఆయన పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.అలాగే

రాష్ట్రంలోని సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయా వార్డుల శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలు తమ సమస్యలను విజయసాయిరెడ్డ గారి దృష్టికి తీసుకొచ్చారు .పర్యావరణ, అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని శానిటేషన్ విధులు నిర్వహించాలని ప్రభుత్వ సూచనలు ఉన్నప్పటికీ, తమను జీవీఎంసీకి అనుగుణంగా పని చేయిస్తున్నారని, ఇది సరికాదని, తమకు కేటాయించిన టైమింగ్స్ మార్చాలని వారు కోరారు. అలాగే మేస్త్రీలు, సూపర్వైజర్ల కాకుండా ఉద్యోగస్తులలాగా తమను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇలా కోరినందుకు తమలోని ఒకరిని కమిషనర్ సస్పెండ్ చేశారని ఆయనకు వివరించారు.

అలాగే ఆంధ్రాకు చెందిన వారం అయినప్పటికీ, ఇప్పటికీ తెలంగాణలో హోంగార్డుల విధులు నిర్వహిస్తున్నమని, రాష్ట్ర విభజన జరిగి సంవత్సరాలు గడుస్తున్నా తమకు ఆంధ్రాలో ఉద్యోగాలు ట్రాన్స్ఫర్ చేయలేదని, దీనిపై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి ఫలితం లేకపోయిందని, సుమారు 10 నుండి 15 సంవత్సరాలు తెలంగాణలోనే విధులు నిర్వహిస్తున్నామని, స్వరాష్ట్ర ఆంధ్రాకు తమను రప్పించి విధులు నిర్వహించుకునేలా చూడాలని తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డులు ధరణి, ఈశ్వర్, శ్రీను, రామకృష్ణ వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. అదే విధంగా

కోవిడ్ సమయంలో కేజీహెచ్ లో కాంట్రాక్టు ఉద్యోగుల చేరిన కాంట్రాక్ట్ వర్కర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించేలా చూడాలని కోవిడ్ కాంట్రాక్టు ఉద్యోగులు విజయసాయిరెడ్డిని వేడుకున్నారు. వినికిడి సమస్యతో చిన్నారి గాయత్రి బాధ పడుతుందని ఆపరేషన్కు రూ. 10 లక్షలు ఖర్చు అవుతుందని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూడాలని

జిల్లాలోని రావికమతం, జెడ్ కొత్తపట్నం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త గాలి గణేష్ వినతి పత్రం ద్వారా కోరారు. అదేవిధంగా గ్రామంలో కరెంటు సమస్య ఉందని, అందుచేత సోలార్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 510మంది పంప్ మెకానిక్స్ గత 23 సంవత్సరాలుగా పని చేస్తున్నామని, కోవిడ్ సమయంలో ప్రజలందరికీ సకాలంలో మంచి నీరు అందేలా కృషి చేశామని, తమ పేర్లను పంప్ మెకానిక్స్ అవుట్సోర్సింగ్ కార్పొరేషన్కు పంపించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు సాయిరెడ్డిని కోరారు.

అలాగే ఫిషింగ్ హార్బర్, ఏడో నెంబర్ జట్టి వద్ద 2018, డిసెంబర్ లో తుఫాన్ కి డ్రగ్ ఢీకొని 5బోట్లు ధ్వంసం అయ్యాయని, ఇప్పటివరకు వాటి నష్టపరిహారం అందలేదని, ఇప్పించ వలసిందిగా బోట్ల యజమానులు సాయిరెడ్డికి విన్నవించుకున్నారు. కంచరపాలెం, ధర్మనగర్ ప్రాంతానికి చెందిన గంజి రవికాంత్ భార్య కుమార్తె ఇద్దరూ దివ్యాంగులు. వారిద్దరికీ దివ్యాంగుల పెన్షన్ వస్తుందని, తన వృద్ధాప్య పింఛన్ రావడంలేదని, తనకు వృద్ధాప్య పింఛను వచ్చేలా చూడాలని వృద్ధుడు రవికాంత్ కోరారు. అలాగే అశోక్ నగర్, సాయి నగర్, జాజులవానిపాలెం ప్రాంతాలలో కాలువలు సరిగా లేక స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారని, పరిష్కరించాలని సద్భావన ప్రజా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు జి పి శర్మ వినతిపత్రం అందించారు.ఇసుకతోట ప్రాంతాన్ని గత టిడిపి ప్రభుత్వం 22ఏ జాబితాలోకి చేర్చడం వలన తమ ప్లాట్లు రిజిస్ట్రేషన్ కావడం లేదని, రిజిస్ట్రేషన్కు ఎన్ ఓ సి జారీ చేయాలని వై వెంకటేశ్వరరావు వినతిపత్రం విజయసాయి రెడ్డి గారికి సమర్పించారు.అలాగే

సర్వేనెంబర్ 27 లో గల తమ ఇళ్ల స్థలాలను రాజీవ్ గృహకల్ప అందిస్తామని అధికారులు స్వాధీనం చేసుకున్నారని, నేటి వరకు ఆ గృహాలు ఇవ్వలేదని, కాబట్టి తమ స్థలాలను తిరిగి ఇప్పించ వలసిందిగా బొడ్డేటి శంకర్రావు విజయసాయి రెడ్డి కి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.అలాగే తల్లిదండ్రులిద్దరూ అనారోగ్యంతో మంచం పై బాధపడుతున్నారని, న్యాయవాది అయినప్పటికీ తనకు కేసులు లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నానని, ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని మద్రిపాలెం ప్రాంతానికి చెందిన ఎం వేడుకున్నారు. ఈ విధంగా పలు ఫిర్యాదులను సాయంత్రం వరకు విజయసాయి రెడ్డి స్వీకరించారు.

# శ్రీ వారి గోశాలకు రెండు ఆవులు, దూడలు విరాళం

## - టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ద్వారా అందజేసిన టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక చైర్మన్ శివకుమార్ సుందరన్



తిరుమల/తిరుపతి : తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర గోశాలకు టైమ్స్ ఆఫ్ ఇండియా ఆంగ్ల దినపత్రిక చైర్మన్ శివకుమార్ సుందరన్ కాంక్రీజ్ జాతికి చెందిన రెండు ఆవులు, రెండు దూడలను శుక్రవారం దానంగా సమర్పించారు. ఆ పత్రిక ప్రతినిధి సందీప్ టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఆవులు, దూడలను గోశాలకు అందించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి రెడ్డి ఆవులకు ప్రత్యేకంగా పూజలు చేసి వాటిని అందుకున్నారు. అనంతరం సుబ్బారెడ్డి గోశాలను పరిశీలించారు. శ్రీవారి నవనీత సేవకు అవసరమయ్యే వెన్న తీయడానికి ఎన్ని లీటర్ల పాలు అవసరమవుతాయి, ఎన్ని పాలిచ్చే ఆవులు ఉండాల్సిన అవసరం ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో శ్రీవారికి దేశీయ ఆవుల పాల నుంచి తీసిన వెన్నతో నవనీత సేవ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించడానికి తిరుమల లోని గోశాలను విస్తరించడం జరుగుతుందన్నారు. ఇక్కడ సుమారు 150 పాలిచ్చే ఆవులను ఉంచడం కోసం రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ 60 దేశీయ జాతి ఆవులు ఉన్నాయని, మరో 70 నుంచి 80 ఆవులను దానంగా ఇచ్చేందుకు అనేకమంది దాతలు ముందుకొచ్చారని చైర్మన్ చెప్పారు. కోవిడ్ తగ్గు ముఖం పట్టినందువల్ల నవంబరు, డిసెంబరు మాసాలకు సంబంధించి రూ 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు, సర్వ దర్శనం టికెట్ల సంఖ్య గత నెల కంటే పెంచామని చెప్పావు. శుక్రవారం ఆన్లైన్లో విడుదల చేసిన గంటన్నరలోనే బుక్ చేసుకున్నారని చెప్పారు. జియో క్లౌడ్ పరిజ్ఞానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని భక్తులు సైతం మొబైల్ ఫోన్ ద్వారా కూడా దర్శనం టికెట్లు బుక్ చేసుకోగలుగుతున్నారని ఆయన తెలిపారు. కోవిడ్ పరిస్థితులు అదుపులోకి వచ్చాక తిరుపతిలో కొంత మేరకు సర్వ దర్శనం టికెట్లు జారీ చేసే ఆలోచన చేస్తామని సుబ్బారెడ్డి వివరించారు. ఈ ఏడాది మే నుంచి అమలు చేస్తున్న గో ఆధారిత నేవేద్యం కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా ముందుకు తీసుకెళ్లడానికి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. గో ఆధారిత వ్యవసాయం ప్రోత్సహించడం లో భాగంగా అక్టోబర్ 30 మరియు 31 వ తేదీల్లో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో గోమహా సమ్మేళనం నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశంలో గో ఆధారిత వ్యవసాయం చేసే ప్రముఖులను ఆహ్వానించామన్నారు. టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంద్ర నాథ్, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శివ కుమార్ పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com